# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 248 | గురువారం 04 -09 -2025 | పేజీలు : 12 | వెల-3




## రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

నివేదిక అందించిన 5వ ఆర్థిక సంఘం

స్థానిక సంస్థల బలోపేతంపై ప్రభుత్వానికి కీలక సిఫార్సులు


ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై కీలక సిఫార్సులు చేసిన కమిషన్



## ఉత్తమ గురువులు

### ప్రకటించిన ప్రభుత్వం

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ఇందులో జిల్లాకు చెందిన ముగ్గురు టీచర్లు ఉన్నారు. వారికి టీచర్స్‌డే నాడు సీఎం చంద్రబాబు చేతులమీదుగా అవార్డులు అందించనున్నారు. - జియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడి ఎంపీపీ స్కూల్ (బీసీ)లో ఎస్‌జీటీగా పనిచేస్తున్న యర్రా శంకరరావు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. 2002లో టీచర్‌గా రంగారెడ్డి జిల్లా బుల్కాపూర్‌లో నియమితులయ్యారు. 610 జీవో ప్రకారం జియ్యమ్మవలస మండలం పరజపాడు గ్రామ ఎంపీయూపీఎస్‌కు బదిలీపై వచ్చారు. ఆ తరువాత ఎంపీపీఎస్ (ఆర్) పెదబుడ్డిడికి వచ్చారు. ప్రస్తుతం ఎంపీపీఎస్ (బీసీ)లో విధులు నిర్వర్తిస్తున్నారు.







## పంచాయతీలకు పండుగ..

**పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్‌కు నిధులు**

**జిల్లాలోని 544 పంచాయతీలకు రూ. 33.94 కోట్లు**

**ఉమ్మడి జిల్లా పరిషత్‌కు రెండు విడతల గ్రాంట్ ఒకేసారి విడుదల**

గత ప్రభుత్వం మాదిరిగానే కూటమి ప్రభుత్వం కూడా ఆర్థిక సంఘ నిధులను దారి మళ్లిం చిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. గత వేసవిలో కనీసం మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు నిధులు లేక సర్పంచ్‌లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పం చాయతీలు, మండల పరిషత్‌లలో అభివ ృద్ధి కుంటుపడింది. పారిశుధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయి. ఆ ఏడాది మార్చికి ముందే నిధులు విడుదల కావాల్సి ఉంది. 2024%--%25 సంవత్సరానికి సంబంధించి 2024 ఫిబ్రవరిలో 15వ ఆర్థిక సంఘం మొదటి విడత నిధులు విడుదల అయ్యా యి. ఆ తర్వాత డిసెంబరు, జనవరి నెలల్లో విడు దల కావాల్సిన రెండో విడత నిధులు ఇప్పుడు విడు దల అయ్యాయి. ఈ నిధులను శానిటేషన్‌కు, తాగు నీరు, సీసీ రహదారుల నిర్మాణం, విద్యుత్ బిల్లులు, వీధిలైట్లు, చేతి పంపుల మర మ్మతులకు ఖర్చు చేస్తారు. సాధారణంగా ఇప్పుడు 2025%--%26 సంవత్స రానికి సంబంధించి మొదటి విడత నిధులు విడుదల కావాల్సి ఉంది. ఈ నిధులు ఎప్పుడు విడుదల అవుతాయో వేచి చూడాల్సిందే.

## మిథున్ రెడ్డి మధ్యంతర బెయిల్‌పై 6న తీర్పు







**ఓరుగల్లు బీఆర్ఎస్ నేతలపై కవిత హాట్ కామెంట్స్**

**కేసీఆర్, కేటీఆర్ వర్గాలుగా విడిపోయారని తీవ్ర వ్యాఖ్యలు**

**ఎమ్మెల్సీ పోచంపల్లి వ్యాపారాలపై ఆరోపణలు**

**పల్లా - పోచంపల్లి విభేదాలపై ఆసక్తికర ముచ్చట్లు**

**నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలపై కీలక వ్యాఖ్యలు**

**ఓరుగల్లు గులాబీ నేతల్లో కవిత వ్యాఖ్యల కలకలం**


**పార్టీలో ఇటీవలి పరిణామాలకు బలం చేకూర్చాయంటున్న శ్రేణులు**

ఓరుగల్లు గులాబీ నేతలు కేసీఆర్, కేటీఆర్ వర్గాలుగా విడిపోయారని బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్ వేటుకు గురైన కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిల మధ్య విభేదాలను ప్రస్తావిస్తూ కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో దుమారం రేపుతున్నాయి. నిజంగా ఓరుగల్లులో కేసీఆర్, కేటీఆర్ వర్గాలుగా పార్టీ నేతలు విడిపోయారా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదిలా వుండగా, చాలాకాలంగా పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఈ వ్యాఖ్యలకు బలం చేకూరుతున్నాయి. గత ఏప్రిల్ 27న జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ.. నియోజకవర్గాల ఇన్‌చార్జి బాధ్యత ల విషయంలోనూ నేతలు రెండు వర్గాలుగా విడిపోయారనే విమర్శలు వెల్లువెత్తాయి. వరంగల్ జిల్లా కమిటీకి కార్యవర్గాన్ని కూడా నియమించకపోవడానికి కారణం కూడా పార్టీ నేతల మధ్య ఆధిపత్య పోరే అనే ప్రచారం జరుగుతోంది.

**కవిత వ్యాఖ్యల కలకలం**

బీఆర్ఎస్ నుంచి వేటుకు గురైన కల్వకుంట్ల కవిత బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఓరుగల్లు గులాబీ నేతలపై హాట్ కామెంట్స్ చేశారు. సంతోషరావు క్లాస్‌మేట్ కావటం వల్లనే ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి వేల కోట్ల వ్యాపారాలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. మోకిలాలలో రూ.750కోట్ల విల్లా ప్రాజెక్టు చేస్తున్నారని చెప్పారు. శ్రీనివాసరెడ్డికి ఇంత డబ్బు ఎక్కడిదని, సంతోషరావు క్లాస్‌మేట్

## రుషికొండ ప్యాలెస్‌ను పిచ్చాసుపత్రిగా మారిస్తే మంచిది



గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు





**అధిక ఉత్పత్తి కొనుగోళ్లపై తేల్చని కేంద్రం**

**ఐదు కేంద్రాల్లో నిలిచిన వేలం**

**ఇంకా రైతుల ఇళ్ల వద్దనే 40శాతం పంట**

**ముంచుకొస్తున్న సాగు సమయం**

**ఇప్పటికే ప్రారంభమైన ఈ సీజన్ రిజిస్ట్రేషన్లు**

**పలుచోట్ల నారుమళ్లు**

పొగాకు సాగు పూర్తిగా బోర్డు నియంత్రణలోనే సాగుతోంది. రెండేళ్లుగా కాస్తంత మంచి ధరలు లభించడం,

# విభేదాల గులాబీ

కావటమే ఆయనకున్న అర్హతని విమర్శించారు. ఈ విషయం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డే చెప్పారని కవిత బాంబు పేల్చారు. ఎమ్మె ల్సీ శ్రీనివాసరెడ్డిని టార్గెట్ చేసిన కవిత.. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కూడా లాగటంతో గులాబీ శ్రేణుల్లో కలకలం రేగుతోంది.

**జనగామలో ఏం జరిగింది?** అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్ప ట్లో జనగామ ఎమ్మెల్యే టికెట్ కోసం ఎ మ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ప్రయత్నాలు చేశారు. అదే సమయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంపై కన్నేసిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఇక్కడ వాతావరణం అనుకూలంగా లేకపోవటంతో జనగామ టికెట్ రేసులోకి వచ్చారు. అప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని పక్కన పెడుతున్నారనే ప్రచారంతో రంగంలోకి దిగిన ఎమ్మెల్సీ పోచంపల్లికి పల్లా రూపంలో చెక్ పడింది. దీంతో కేటీఆర్‌కు అత్యంతంత సన్నిహితుడిగా పేరున్న పోచంపల్లిని కాదని కేసీఆర్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్న పల్లాకు టికెట్ వచ్చిందనే ప్రచారం జరిగింది. అయితే ఎన్నికలు పూర్తయి రెండేళ్లు కావొస్తున్న క్రమంలో కవిత ఈ వివాదంపై చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపుతున్నాయి.

**వర్ధన్నపేట ఇన్‌చార్జిలో..** వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీజేపీలో చేరటంతో ఈ స్థానానికి ఇన్‌చార్జి బాధ్యతలపై మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్సీ పోచంపల్లి మధ్య పోరు నడిచింది. ప్రస్తుతం ఎస్సీ రిజర్వుడు స్థానంగా ఉన్నప్పటికీ డీలిమిటేషన్‌లో జనరల్ స్థానంగా మారుతుందని భావిస్తున్న నేతలు.. ఇన్‌చార్జి బాధ్యతలు వస్తే వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీకి దిగవచ్చునని అంచనాలతో బాధ్యతల కోసం పోటీపడ్డారని చర్చ జరిగింది. అయితే కేసీఆర్ ఎర్రబెల్లి వైపు మొగ్గుచూపటంతో పోచంపల్లి సర్దుకుపోవాల్సి వచ్చిందనే ప్రచారం జరిగింది.

**మానుకోట, భూపాలపల్లి, పశ్చిమలోనూ..** మహబూబాబాద్ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి బాధ్యతలను మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌కు అధిష్ా'నం అప్పగించింది. అయితే నియోజకవర్గంలో కేడర్‌ను సమన్వయం చేయటంలో సత్యవతిరాథోడ్ వైఫల్యం చెందారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టి విమర్శించటంతో మానుకోట గులాబీలో విభేదాలు రచ్చకెక్కాయి. ఇక భూపాలపల్లి నియోజకవర్గంలోనూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి, వచ్చే ఎన్నికల్లో టికెట్ రమణారెడ్డికేనని భూపాలపల్లిలోనే కార్యకర్తల సమక్షంలో కేటీఆర్ ప్రకటించి వచ్చారు. అయినప్పటికీ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి నియోజకవర్గంలో పర్యటించటం ఏమిటనే చర్చ జరుగుతోంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌కు చెక్ పట్టేందుకు ఇటీవల బీఆర్‌ఎసలో చేరిన ఓ యువనేతను కేసీఆర్‌తో సన్నిహితంగా ఉండే మరో ప్రజాప్రతినిధి ప్రోత్సహిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

**విభేదాలతో వరంగల్ కమిటీకి బ్రేక్..** అంతర్గత విభేదాలతో బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా కమిటీని కూడా నియమించటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. బీఆర్‌ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న అరూరి రమేష్ బీజేపీలో చేరటంతో పదవి ఖాళీ అయింది. ఏడాది దాటినా ఇప్పటి వరకు నూతన అధ్యక్షుడిని నియమించటంతో నేతల మధ్య విభేదాలు అడ్డు వస్తున్నాయనే చర్చ జరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌తో పాటు జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, తదితర నేతలు జిల్లా అధ్యక్ష పదవిని చేపట్టేందుకు సుముఖంగా ఉన్నప్పటికీ అధిష్ా'నంపై వ్యతిరేక శిబిరం ఒత్తిడి తెస్తుండటంతో అధ్యక్షుడు లేకుండానే స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవాల్సి వస్తోందనే చర్చ జరుగుతోంది. కాగా, మొత్తంగా ఓరుగల్లు గులాబీ నేతలపై కవిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. వరంగల్ నేతలు కేసీఆర్, కేటీఆర్ వర్గాలు విడిపోయారని ఆమె చేసిన వ్యాఖ్యలు గులాబీ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారాయి.

# పొగాకు మార్కెట్‌లో అనిశ్చితి

ఇతర పంటలకు వాతావరణం అనుకూలించకపోవడం, ఇతరత్రా కారణాలతో రైతులు ప్రస్తుత సీజన్ (2024–25)లో భారీగా పొగాకు సాగు చేశారు. తదనుగుణంగా పంట ఉత్పత్తి కూడా పెరిగింది. దక్షిణాదిలోని ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ఉన్న 11 వేలం కేంద్రాల పరిధిలో 104.60 మిలియన్ కిలో ఉత్పత్తికి బోర్డు అనుమతించింది. అయితే ఈ ప్రాంతంలో పంట సాగు భారీగా జరిగి సుమారు 158.60 మిలియన్ కిలోలు ఉత్పత్తి అయినట్లు బోర్డు అధికారులు అంచనాకు వచ్చారు. మార్చి 10 నుంచి రెండు దశల్లో కొనుగోళ్లు ప్రారంభించారు. ఇప్పటివరకు సుమారు 93.72 మిలియన్ కిలోల పొగాకును వ్యాపారులు కొనుగోలు చేశారు. సగటున కిలోకు రూ.236.83 ధర లభించింది. ఏటా వంద రోజుల్లో వేలం ప్రక్రియ ముగించాలని పొగాకు బోర్డు ఎప్పటికప్పుడు లక్ష్యంగా పెట్టుకుంటుండగా ఒక నెల అటుఇటుగా సాగుతోంది. అయితే ఈ సీజన్‌లో కొనుగోళ్లు ప్రారంభించి ఆరు నెలలు పూర్తి కావస్తున్నా 60శాతం పంట మాత్రమే ఇప్పటి వరకు కొనుగోలు జరిగింది. పండిన పంటలో ఇంకా 40శాతం రైతుల ఇళ్ల వద్దనే నిల్వ ఉంది.

**అపరాధం రెండు సీజన్లు రద్దు** మార్కెట్ ఆరంభంలో కొంత ధరలు బాగున్నప్పటికీ అనంతరం సరిలేక చాలాచోట్ల వేలం ప్రక్రియ వేగం పుంజుకోలేదు. ధరల సమస్య ఇప్పటికీ వెంటాడుతోంది. తాజాగా అధిక పంట కొనుగోళ్ల సమస్య ఎదురైంది. పొగాకు పంట బోర్డు నియంత్రణలో సాగు చేసేది కనుక అనుమతి ఇచ్చిన మేరకే పంట సాగు, ఉత్పత్తి చేయాలి. దానికన్నా 10శాతం వరకు అధికంగా ఉత్పత్తి అయితే వాతావరణ మార్పులో అలా జరగవచ్చు కనుక కొనుగోలు చేస్తారు. అంతకు మించితే అధిక ఉత్పత్తిపై పొగాకు బోర్డు జరిమానా వేస్తుంది. పంట ఉత్పత్తి నియంత్రణ కోసం అలా చేస్తుంది. గతంలో ఒకప్పుడు ఈ పెనాల్టీలు 15శాతం వరకు ఉండేవి. అనంతరం ఒకసారి పది శాతానికి, తర్వాత 7.5 శాతానికి తగ్గించారు. మూడేళ్ల క్రితం పంట ఉత్పత్తి సరిలేకపోవడం, ధరలు కూడా ఆశాజనకంగా లేకపోవడం, ఎక్కువ మంది పరిమితికి లోబడే పండించగా కొద్దిమంది మాత్రమే అధికంగా ఉత్పత్తి చేయడంతో అపరాధ రుసుంను రద్దు చేశారు. తొలుత కరా?టకలో రద్దుచేయగా అనంతరం మన రాష్ట్రంలోనూ అమలు చేశారు. అలా రెండేళ్లుగా అదనపు పంటకు అపరాధ రుసుం లేకుండానే కొనుగోళ్లు సాగుతున్నాయి.

**దక్షిణాదిలో 51శాతం అదనంగా..**

ప్రస్తుత సీజన్ (2024–25)లో రాష్ట్రంలో భారీగా పంట ఉత్పత్తి పెరిగింది. 167 మిలియన్ కిలోలకు అనుమతి ఇవ్వగా సుమారు 235 మిలియన్ కిలోల దిగుబడి వచ్చినట్లు అంచనా. అందులో దక్షిణాదిలో 104.60 మిలియన్ కిలోలకు అనుమతి ఇస్తే సుమారు 158.60 మిలియన్ కిలోలు ఉత్పత్తి అయినట్లు బోర్డు అధికారులు భావిస్తున్నారు. అంటే బోర్డు అనుమతి ఇచ్చిన దాని కన్నా రాష్ట్రంలో 40శాతం అధికంగా ఉత్పత్తి అయ్యింది. దక్షిణాదిలో దాదాపు 51శాతానికిపైగా పెరిగింది. దీంతో మార్కెట్లో డిమాండ్ తగ్గి ధరలు సరిగా లభించలేదు. దాని వల్ల రైతులు నష్టపోవడమే కాక వేలం ప్రక్రియలో కూడా జాప్యం జరిగింది. తరుచూ ఒడిదొడుకులు కూడా ఎదురయ్యాయి. దీంతో కేంద్రప్రభుత్వం పంట నియంత్రణ కోసం బోర్డు అధికారులపై ఒత్తిడి తెచ్చి మళ్లీ పెనాల్టీలు విధించాలని సూచించింది. ఈ నేపథ్యంలో నెలన్నర క్రితం బోర్డు అధికారులు ఈ అంశంపై పొగాకు బోర్డు సమావేశంలో చర్చించి అధిక ఉత్పత్తి వల్ల నష్టాలను రైతులకు కూడా వివరించి వారి అభిప్రాయాలను తీసుకొని కేంద్రానికి నివేదించాలని నిర?యించారు.

**కేంద్రం నుంచి స్పష్టత కరువు** దక్షిణాది రైతులు ఈ ఏడాది ధరలు లేక నష్టపోయే పరిస్థితులు ఉన్న ద ృష్ట్యా పెనాల్టీలు వద్దని, తప్పనిసరి అయితే రెండుశాతం విధించాలని ఆయా సమావేశాల్లో బోర్డును కోరారు.

ఉత్తరాది ప్రాంత రైతులు మాత్రం ఫెనాల్టీలు గట్టిగానే వేయాలని అభిప్రాయపడినట్లు సమాచారం. ఈ మొత్తం అంశాలపై పొగాకు బోర్డు అధికారులు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖకు నివేదించారు. అధిక పంట కొనుగోళ్లపై తగు సూచనలు ఇవ్వాలని కోరారు. ఇది జరిగి నెల దాటిపోయినా కేంద్రం నుంచి ఎలాంటి సూచనలు రాలేదు. ఈలోపు దక్షిణాదిలోని కందుకూరు–1, కందుకూరు–2, కలిగిరి, డీసీపల్లి, కనిగిరిలలో అనుమతి ఇచ్చిన మేర పంట కొనుగోళ్లు పూర్తయ్యాయి. అధిక ఉత్పత్తి కొనుగోళ్లపై స్పష్టత లేక తదుపరి వేలంను ఆ కేంద్రాలలో పొగాకు బోర్డు అ?ధికారులు నిలిపివేశారు.

**పశ్చిమ ప్రాంతంలో త్వరలో నాట్లు**

ప్రస్తుతం మిగిలిన ఆరు కేంద్రాల్లో మాత్రమే కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఈ వారంలో ఒంగోలు1,2 కేంద్రాల్లోనూ అనుమతించిన పంట కొనుగోళ్లు పూర్తయ్యి వాటిలోనూ వేలం ఆపేసే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు వచ్చేసీజన్ (2025–26) పొగాకు సాగుకు సంబంధించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. పలుచోట్ల నారుమడులు కూడా పోశారు. ఈ నెల రెండో సక్షం నుంచి పశ్చిమ ప్రాంత గ్రామాల్లో వచ్చే సీజన్ పొగాకు నాట్లు ప్రారంభంకానున్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్రం ఇంకా జాప్యం చేస్తే రైతుల వద్ద ఉన్న 40శాతం పంట కొనుగోళ్లు ఎప్పటికి పూర్తవుతాయన్న ఆందోళన అటు బోర్డు అధికారులు, ఇటు రైతుల్లో వ్యక్తమవుతోంది.

# ప్రోత్సహిస్తే.. సిరుల పంటే!

**ఇప్పటికే పాచిపెంట, సాలూరు మండలాల్లో తోటల పెంపకం**

**గిట్టుబాటు ధర, మార్కెట్ సౌకర్యం లేక అవస్థలు**

**దృష్టి సారించని గత వైసీపీ సర్కారు**

**రాష్ట ప్రభుత్వంపైనే ఆశలు**

**చొరవ చూపితే..**

**పెరగనున్న సాగు విస్తీర్ణం**

పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని కొండ శిఖర ప్రాంతాలు కాఫీ పంట సాగుకు ఎంతో అనుకూలం. తోటల పెంపకానికి గిరిజన రైతులు ఆసక్తి చూపుతున్నా.. ప్రోత్సాహం మాత్రం కొరవడుతోంది. దీంతో వారు పోడు వ్యవసాయం, జీడి తోటలపైనే ఆధారపడాల్సి వస్తోంది. అయితే తెగుళ్ళ, గిట్టుబాటు ధర రాక ఏటా నష్టాలను చవి చూస్తున్నారు. మరికొందరు ఉపాధి కోసం వలస బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో మన్యంలోని గిరిశిఖర గ్రామాల్లో కాఫీ తోటల పెంపకం చేపడితే గిరిజనులు ఆర్థికంగా అభివ ృద్ధి చెందే అవకాశం ఉంది. దీనిపై ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు దృష్టి సారించాలని గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

**ఇదీ పరిస్థితి..** రాష్ట్ర కాఫీ బోర్డు బ ృందం 1994లో జిల్లాలో పర్యటించింది. ఈప్రాంత వాతావరణం, శీతోష? పరిస్థితులు కాఫీ తోటల పెంపకానికి అనుకూలంగా ఉన్నాయని నిర్ధారించింది. గుమ్మలక్ష్మీపురం మండలం గోయిపాక, తాడికొండ కొండపై వంగర, కేసర, డోలుకొన తదితర గ్రామాలు, కురుపాం మండలం జరడ తదితర ఆరు పంచాయతీలు, పాచిపెంట మండలంలోని రెండు పంచాయతీలు, సాలూరులోని కొండ శిఖర గ్రామాలు కాఫీ సాగుకు అనువైనవిగా గుర్తించారు. దీనిపై అప్పటి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే పంట



ప్రోత్సాహకానికి పార్వతీపురం ఐటీడీఏకు నిధులు రాలేదు. అప్పటి అధికారులు కాఫీ సాగుకు తగిన ప్రయత్నాలు చేసినా ఫలితం లేకుండా పోయింది. పాడేరు, అరకు, చింతపల్లి ప్రాంతాల్లో కాఫీ తోటల పెంపకానికి ఐటీడీఏ అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. పార్వతీపురం ఐటీడీఏపై మాత్రం ద ృష్టి సారించకపో వడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం పాచిపెంట మండలం సతాబి, తంగాలం గిరిశిఖర గ్రామాల్లో సుమారు పది ఎకరాల్లో, సాలూరు మండలం కొఠియా ప్రాంతాల్లోనూ కాఫీ సాగు చేపడుతున్నారు. అయితే మార్కెట్ సౌకర్యం, అధికారుల ప్రోత్సాహం లేకపోవడంతో గిరిజనులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో వారు పాడేరు, అనంతగిరికి పంటను తీసుకెళ్లి విక్రయించాల్సి వస్తోంది. వాస్తవంగా కాఫీ తోటలు వేసిన మూడేళ్ల తర్వాత పంట చేతికి వస్తుంది. ఎకరాకు 300 కేజీల వరకు దిగుబడి వస్తుంది. ఏడాదికి రూ.లక్ష పైనే ఆదాయం వస్తుందని గిరిజన రైతులు చెబుతున్నారు. జీసీసీ ఆధ్వర్యంలో పంటను కొనుగోలు చేస్తామని గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీ గాలిలో కలిసిపోయింది. సబ్సిడీపై పరికరాలు, గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రకటనలకే పరిమితమైంది. దీంతో గిరిజన రైతులంతా కూటమి ప్రభుత్వంపైనే ఆశలు పెట్టుకున్నారు. 'మన్యంలో కాఫీ తోటల పెంపకానికి ఐటీడీఏ, కాఫీబోర్డు వారు ప్రోత్సహించాలి. కాఫీ విత్తనాలు, ఎరువులు, సాగు పరికరాలు ఉచితంగా పంపిణీ చేయాలి. గిట్టుబాటు ధర, మార్కెట్ సౌకర్యం కల్పించాలి.' అని రైతులు కోరుతున్నారు.

**చిగురిస్తున్న ఆశలు** ఇటీవల కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ కొండ శిఖర గ్రామాల్లో కాఫీ తోటల పెంపకానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత అధికారులు, శాస్త్రవేత్తలతో సమావేశం నిర్వహించారు. దీంతో గిరిజన రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. 'ఇటీవల కలెక్టర్ కాఫీ తోటలపై సమీక్షించారు. త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటాం.' అని మండల వ్యవసాయాధికారి పి.శంకరరావు తెలిపారు.

## రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం సభ్యులతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమావేశం

రాష్ట్రంలోని స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల బలోపేతానికి ఉద్దేశించిన పలు కీలక సిఫార్సులతో కూడిన నివేదికను రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ప్రభుత్వానికి అందజేసింది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?తో ఆర్థిక సంఘం సభ్యులు సమావేశమై ఈ నివేదికను సమర్పించారు. ఆర్థిక సంఘం ఛైర్?పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, క ృపారావు ఈ భేటీలో పాల్గొన్నారు. స్థానిక సంస్థల పనితీరును మెరుగుపరిచేందుకు, వాటికి ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై తమ నివేదికలో పలు సూచనలు చేసినట్టు వారు ముఖ్యమంత్రికి వివరించారు. కేవలం ఆర్థికపరమైన అంశాలే కాకుండా, పాలనాపరమైన, ఇతర ఆర్థికేతర అంశాలపైనా లోతైన సిఫార్సులు చేసినట్లు తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆర్థిక సంఘం ఈ సిఫార్సులను రూపొందించింది. ఈ సమావేశంలో ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. స్థానిక సంస్థల బలోపేతంపై ప్రభుత్వం ప్రత్యేక ద ృష్టి సారించిన నేపథ్యంలో, ఆర్థిక సంఘం నివేదికకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ సిఫార్సులపై ప్రభుత్వం అధ్యయనం చేసి తదుపరి కార్యాచరణను ప్రకటించనుంది.

## పంచాయతీలకు పండుగ..

**జిల్లా పరిషత్‌కు రెండు విడతల నిధులు..** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్‌లో 2024%--%25 సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘ నిధులు విషయానికొస్తే గతంలో మొదటి విడత నిధులు కూడా విడుదల కాలేదు. ఇప్పుడు రెండు విడతల నిధులు ఒకేసారి విడుదల ఆయ్యాయి. 15వ ఆర్థిక సంఘం రెండు విడతలు కలిపి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్‌కు 21 కోట్ల 99లక్షల 60వేల 360 రూపాయలు విడుదల ఆయ్యాయి. ఇందులో మొదటి విడత నిధులు 13,76,87,261 రూపాయలు కాగా ఇందులో అన్‌టైడ్ నిధులు రూ.5,50,73,271, టైడ్ నిధులు రూ.8,26,13, 990 విడుదల అయ్యాయి. రెండో విడత నిధులు రూ.8,22,73,099 నిధులు విడుదల కాగా ఇందులో అన్‌టైడ్ నిధులు 3,29,09,240 రూపాయలు, టైడ్ నిధులు రూ. 4,93,63,959 విడుదల అయ్యాయి.

**మండల పరిషత్‌లకు రూ.16.50 కోట్లు** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 48 మండలాలకు సంబంధించి 2024%--%25 సంవత్సరానికి రెండోవిడత గ్రాంట్ మొత్తం రూ.16,50,97,853 నిధులు విడుదల అయ్యాయి. ఇందులో అన్‌టైడ్ నిధులు రూ.6,60,39,122, టైడ్ నిధులు రూ.9,90,58,731 విడుదల అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంది.

## రుషికొండ ప్యాలెస్‌ను పిచ్చాసుపత్రిగా మారిస్తే మంచిది

'నగరంలోని రుషికొండపై రూ.వందల కోట్ల ఖర్చుతో నిర్మించిన భవనం వల్ల ఆదాయమేమీ రాదు. దానిని పిచ్చాసుపత్రి చేస్తే మంచిది' అని గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు అన్నారు. ఏపీలోని విశాఖలో సీతమ్మధార కల్యా ణ మంపడంలో బుధవారం క్షత్రియ సంక్షేమ సమితి సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ సందరరేగా అశోక్‌గజపతిరాజు మాట్లాడారు. 'రుషికొండ ప్యాలెసను ఏమి చేస్తే బాగుంటుంది? అని ప్రభుత్వం ప్రజాభిప్రాయం అడుగుతోంది కాబట్టి నేను ఉచిత సలహా ఇస్తున్నా. అక్కడ ఎవరిని బస చేయమ న్నా నిద్ర కూడా పట్టదు. అందుకే పిచ్చి ఆస్పత్రిగా మార్చాలి. అన్ని రూ. కోట్లు పెట్టి నిర్మించిన భవనం పెచ్చులు ఊడిపోతున్నాయని తెలిసి బాధ కలిగింది. ఆ రూ.600 కోట్లు ఖర్చు చేస్తే ఉత్తరాంధ్రాకు అవసరమైన సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తయ్యేది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన సైకో ముఖ్యమంత్రికి తప్పకుండా సముద్రపు గాలి తగులుతుంది' అని అన్నారు.

## మిథున్ రెడ్డి మధ్యంతర బెయిల్‌పై 6న తీర్పు

మద్యం కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డిమధ్యంతర బెయిల్, రెగ్యులర్ బెయిల్ పిటిషన్లపై విజయవాడ ఏసీబీ కోర్టులో బుధవారం వాదనలు జరిగాయి. మధ్యంతర బెయిల్‌పై వాదనలు ముగియడంతో తీర్పును ఆరో తేదీన వెలువరిస్తామని న్యాయాధికారి పి.భాస్కరరావు తెలిపారు. రెగ్యులర్ బెయిల్‌పై విచారణను ఎనిమిదో తేదీకి వాయిదా వేశారు. అదేవిధంగా విజయవాడ జిల్లా జైల్లో ఉన్న మాజీ ఐఏఎస్ అధికారి కె.ధనుంజయ్‌రెడ్డి, పి.క ృష?మోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప బెయిల్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. ఆరో తేదీన తీర్పును వెలుస్తామని కోర్టు వెల్లడించింది.

## ఉత్తమ గురువులు

ఉత్తమమైన విద్యా బోధన, పాఠశాల ఆవరణను సుందరంగా తీర్చిదిద్దడంలో స్థానిక పెద్దలు, యూత్ సహకారం తీసుకుని ముందుకు సాగారు. స్టేట్ రిసోర్స్‌పర్సన్‌గా ఎఫ్ ఎల్ఎన్, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలు (జోన్–1) ఉపాధ్యాయులకు రోల్ మోడల్‌గా నిలిచారు. మెంటర్‌గా శిక్షణ ఇచ్చేవారు. ఆయన తయారుచేసిన 1, 2 తరగతుల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టీఎల్ఎం) అధికారుల ప్రశంసలు అందుకుంది. 2017లో ఉమ్మడి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. అదే ఏడాది మదర్‌థెరిసా ఫౌండేషన్ వారు గురు బ్రహ్మ అవార్డుతో సత్కరించారు. – పాలకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో పనిచేస్తున్న సంస్క ృత ఉపాధ్యాయుడు బౌరోతు శంకరరావు మాస్టార్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. దీనిపై పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం ఈ అవార్డు ప్రకటించడం ఆనందంగా ఉందని, తన బాధ్యత మరింత పెరిగిందని శంకరరావు మాస్టారు తెలిపారు. కాగా ఆయన శంకర వచనాలు, జిల్లెళ్లమూడి అమ్మ జీవితచరిత్ర, సన్మాన పత్ర రచన చేశారు. రంగస్థల నటులు కూడా. పాలకొండ, సీతంపేట, పార్వతీపురంలో ఉగాది పురస్కారాలను అందుకున్నారు. పాలకొండ పట్టణంలోని సూర్యచంద్ర కళా సాహితీ ఆధ్వర్యంలో తెలుగు భాషా సాహిత్యాల కార్య క్రమాలు నిర్వహిస్తుంటారు. ఇప్పటివరకు సుమారు 600 సన్మానపత్రాలు రాశారు. జిల్లెళ్లమూడి అమ్మ సేవా సమితి ద్వారా పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు. సంస్క ృతం, తెలుగును విద్యార్థులకి నేర్పేందుకు నిరంతరం క ృషి చేస్తున్నారు. పాలకొండలో పదేళ్లు, టెక్కలిలో 8 సంవత్సరాలు ఆయన పనిచేశారు. – కొమరాడ ఏపీటీడబ్ల్యూఆర్ బాలుర పాఠశాల హెచ్ఎం డి.లక్ష్మణరావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును సొంతం చేసుకున్నారు. 1992లో గురుకుల పాఠ శాల వమరవల్లిలో గణిత ఉపాధ్యాయునిగా నియమితులయ్యారు. పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్‌గా, ప్రధానాచార్యులుగా పనిచేస్తూ.. విద్యార్థుల సర్వతోముఖాభి వ ృద్ధికి అంకితభావంతో క ృషి చేశారు. ఇప్పటికే మన్యం, విశాఖ జిల్లాల కలెక్టర్లు, పార్వతీపురం ఐటీడీఏ ఇన్‌చార్జి పీవోతో పలుమార్లు ఆయన ప్రశంసలు అందు కున్నారు. గిరిజన విద్యార్థుల్లో ఉండే నైపుణ్యాన్ని మెరుగుదిద్ది ఆర్ట్, క్రాఫ్ట్‌లో ప్రోత్సహించి స్టాల్స్ ఏర్పాటు చేయించారు. ఐటీ, ఎన్ఐటీ, వంటి జాతీయ విద్యా సంస్థలు, నీట్ ద్వారా మెడికల్ కాలేజ్‌కు ఎంపికయ్యేలా శిక్షణ ఇచ్చారు. విద్య వైజ్ఞానిక ప్రదర్శనల్లో విద్యార్థులు ప్రతిభ చాటేలా చేయడమే కాకుండా వారిని క్రీడల్లోనూ ప్రోత్సహించి రాష్ట్రస్థాయిలో పాఠశాలను మొదటి స్థానంలో నిలిపి అధికారుల మన్ననలు పొందారు.

## కనీసం ఒక యూరియా బస్తా అందించలేరా?...

రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందని, రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని వైసీపీ అధినేత జగన్ ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంపై ఎక్స్ వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ' అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం... రైతులకు కనీసం ఒక యూరియా బస్తాను కూడా అందించలేని దుస్థితిలో ఉందని ఆయన ఎద్దేవా చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే రైతులు యూరియా బస్తా కోసం రోజుల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎరువుల కష్టాలు తప్పడం లేదని మండిపడ్డారు. ఇదే సమయంలో ఉల్లి, చీనీ, మినుము వంటి పంటల ధరలు కూడా పతనమై రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్రంలో ఎరువుల బ్లాక్ మార్కెట్ నడుస్తోందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రూ. 267లకే దొరకాల్సిన యూరియా బస్తాను ప్రైవేటు వ్యాపారులు అక్రమంగా నిల్వ చేసి, రూ. 200లు అదనంగా వసూలు చేస్తూ అమ్ముకుంటున్నారని తెలిపారు. అక్రమ నిల్వలపై ఎలాంటి తనిఖీలు లేవని, బాధ్యులపై చర్యలు శూన్యమని విమర్శించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు భరోసా కేంద్రాలకు సరైన కేటాయింపులు జరపకపోవడమే ఈ సంక్షోభానికి కారణమని ఆరోపించారు.

# కర్నూలు జిల్లాలో ఎరువుల దుకాణాలపై పోలీసుల ఆకస్మిక తనిఖీలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో (క్రైమ్)** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో కర్నూలు జిల్లాలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

**అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు** ఖరీఫ్ సీజన్‌లో ఎరువులకు డిమాండ్ పెరగడంతో, కొంతమంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు చర్యలలో భాగంగా జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.
పోలీసులు ఎరువులు, పురుగుమందుల కొనుగోలు, విక్రయాల వివరాలు, లైసెన్స్ పత్రాలు, బిల్లులు, స్టాక్ రిజిస్టర్లను క్షుణ?ంగా పరిశీలిస్తున్నారని ఆయన వివరించారు. ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

**ఒక షాపు యజమానిపై కేసు నమోదు**కోడుమూరు మండలం, బైన్ దొడ్డి గ్రామానికి చెందిన బోయ చిన్న వీరన్న ఫిర్యాదు మేరకు కోడుమూరు పోలీసులు స్థానిక లక్ష్మీ ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు నిర్వహించారు. ఎం.ఆర్.పి. ధర కంటే ఎక్కువ ధరకు ఎరువులను విక్రయిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఆ షాపు యజమాని పట్నం క్రిష?మూర్తిపై కోడుమూరు ఎస్సై ఎర్రిస్వామి చీటింగ్ కేసు నమోదు చేశారు.

**నియమాలను పాటించాలని ఎస్పీ ఆదేశాలు**

ఎరువుల వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించరాదని, ప్రభుత్వం నిర?యించిన ధరలకే ఎరువులు విక్రయించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. స్టాక్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, స్టాక్ వివరాలను నోటీసు బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీసులతో పాటు వ్యవసాయ శాఖ అధికారులు కూడా పాల్గొంటున్నారు.





# తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు శాపంగా మారింది

## కాటసాని రాంభూపాల్ రెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో (కల్లూరు)** తెలుగుదేశం ప్రభుత్వం రైతుల పాలిట శాపంలా మారిందని, రైతులకు యూరియా సరఫరా చేయడంలో ఘోరంగా విఫలమైందని వైఎస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆరోపించారు. కర్నూలు జిల్లాలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రైతు సమస్యలపై వినతిపత్రాలు** వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఈనెల 9వ తేదీన నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, నంద్యాల, డోన్, బనగానపల్లె, నందికొట్కూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లోని రెవెన్యూ అధికారులకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు అందజేయనున్నట్లు కాటసాని తెలిపారు. వరదల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వకపోవడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.

**వైఎస్ఆర్‌సీపీ హయాంలో రైతులకు మేలు** గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర లేకపోయినా రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం స్వయంగా పంటలను కొనుగోలు చేసేదని కాటసాని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పొగాకు, మామిడి, మిర్చి, టొమాటో, ఉల్లి రైతులకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందని, మార్కెట్లో దళారులు మాత్రమే లాభపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధరతో పాటు ఇన్పుట్ సబ్సిడీలు, ఇన్సూరెన్సు అందజేశామని, చెప్పిన ప్రతి పథకాన్ని అమలు చేశామని ఆయన పేర్కొన్నారు.



**ప్రభుత్వ వైఖరిపై విమర్శలు** యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టించుకోవడం లేదని కాటసాని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరు వారాల పాటు రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎరువులు అందించేవారని, కానీ ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ప్రజలను మోసం చేసి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి టీడీపీ ప్రభుత్వం మాట తప్పిందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్, వైఎస్ఆర్‌సీపీ కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు, పాణ్యం నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతులందరూ కలిసి వచ్చి తమ నిరసనను విజయవంతం చేయాలని కాటసాని కోరారు.

# గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చర్యలు



## ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో (క్రైమ్)** గణేశ్ నిమజ్జన కార్యక్రమం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆయన, కె.సి. కెనాల్, వినాయక్ ఘాట్‌తో పాటు, నిమజ్జన ఊరేగింపు మార్గాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

**నిమజ్జనం రూట్స్, ట్రాఫిక్ మళ్లింపు** గణేశ్ నిమజ్జన ఊరేగింపులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు. నిమజ్జనం మార్గాలైన రాంబోట్ల దేవాలయం, బాదం మసీదు, కింగ్ మార్కెట్, కొండారెడ్డి బురుజు, అంబేద్కర్ సర్కిల్, రాజ్ విహార్ వంటి ప్రాంతాలను ఆయన పరిశీలించారు.

**డీజేలపై ఆంక్షలు** అధిక శబ్దాలు చేసే డీజేలకు నిమజ్జన ఊరేగింపులో అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. కేవలం పరిమిత శబ్దంతో డీజేలను ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. కర్నూలు పట్టణం నుండి వచ్చే వినాయక విగ్రహాల వాహనాలకు రాజ్ విహార్ నుండి ఎన్టీఆర్ విగ్రహం సర్కిల్ వరకు మాత్రమే డీజేలకు అనుమతి ఉంటుందని, నిమజ్జన ఘాట్ వరకు అనుమతి లేదని పేర్కొన్నారు. నంద్యాల చెక్ పోస్ట్ నుండి వచ్చే వాహనాలకు గాయత్రీ ఎస్టేట్ క్లాక్ టవర్ వరకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఆ తర్వాత డీజేలకు అనుమతి ఉండదని అన్నారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత ఎలాంటి డీజేలకు అనుమతి లేదని కూడా ఆయన హెచ్చరించారు.

**అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**నిమజ్జనం సమయంలో భారీ వర్షాలు కురిసి ఇబ్బందులు తలెత్తితే, వినాయక్ ఘాట్‌కు రాకుండా తమ తమ ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ శాఖలు ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాల్లో విగ్రహాలను నిమజ్జనం చేయవచ్చని ఎస్పీ సూచించారు.

**ట్రాఫిక్ మళ్లింపులు (సెప్టెంబర్ 4)** సెప్టెంబర్ 4, గురువారం ఉదయం 10 గంటల నుంచి గణేశ్ నిమజ్జనం పూర్తయ్యే వరకు నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని ఎస్పీ తెలిపారు. 108, అంబులెన్స్, ఫైర్, పోలీస్ వాహనాలకు మాత్రమే నిమజ్జన మార్గాల్లో అనుమతి ఉంటుంది.కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ నుండి రాజ్ విహార్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్, వినాయక్ ఘాట్, గాయత్రీ ఎస్టేట్ వరకు వాహనాలకు అనుమతి లేదు. ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలను బళ్లారి చౌరస్తా మీదుగా కల్లూరు చెన్నమ్మ సర్కిల్, గుత్తి పెట్రోల్ బంక్, బిర్లా జంక్షన్, మద్దూర్ నగర్ సర్కిల్, సి. క్యాంప్ మీదుగా నంద్యాల చెక్ పోస్ట్ వైపు మళ్లించారు.ఆత్మకూరు, నంద్యాల, నందికొట్కూరు, నంద్యాల చెక్ పోస్ట్ వైపు నుండి వచ్చే వాహనాలు సి. క్యాంప్, బిర్లాగేట్, గుత్తి పెట్రోల్ బంక్ నుండి కల్లూరు చెన్నమ్మ సర్కిల్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటాయి. హైదరాబాద్, గద్వాల, ఆలంపూర్ నుండి వచ్చే వాహనాలు తుంగభద్ర బ్రిడ్జి, సంతోష్ నగర్, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటాయి.అనంతపురం, డోన్ నుండి వచ్చే వాహనాలు గుత్తి పెట్రోల్ బంకు, బళ్లారి చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ చేరుకుంటాయి. నిమజ్జనం పూర్తయిన తర్వాత విగ్రహాల వాహనాలు దేవనగర్, కృషా?నగర్, కల్లూరు బ్రిడ్జి మీదుగా బయటకు వెళ్తాయి. జిల్లా ప్రజలు, మత పెద్దలు, రాజకీయ పార్టీలు, యువత, మీడియా తమకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐలు తేజోమూర్తి, కేశవరెడ్డి, నాగరాజురావు, మన్సూర్‌ద్దీన్, శేషయ్య, పార్థసారథి పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కాలేజీ లో నెట్ వర్క్ టవర్ తొలగించకపోతే 10వ తేదీన ఆర్ట్స్ కాలేజీ బంద్ చేస్తాం



**ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 3** ఆదోని పట్టణంలో ఉన్నటువంటి ఆర్ట్స్ కాలేజ్ లో సెల్ టవర్ ను తొలగించకపోతే పదవ తేదీ ఆర్ట్స్ కాలేజీనీ బంద్ చేస్తామని విద్యార్థి సంఘం నాయకులు తేల్చి చెప్పారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు తిరుమలేష్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ %ఘాఖీ% జిల్లా అధ్యక్షుడు బాలు మాట్లాడుతూ..... ఎంతోమంది పేద విద్యార్థులకు భవిష్యత్తును అందించినటువంటి కళాశాలలో ఒకవైపు కాంప్లెక్స్ కడుతూ ఒకవైపు సెల్ టవర్ కడుతూ ఒకవైపు ఉన్న గ్రూపులను తీసేసి ఆర్ట్స్ కాలేజీను ప్రైవేటు పరం చేయడానికి మేనేజ్మెంట్ వ్యవహరిస్తున్నటువంటి పరిస్థితులను తీవ్రంగా విద్యార్థి సంఘాలుగా వ్యతిరేకిస్తున్నా....విద్యార్థుల ఆరోగ్యానికి హానికరం అంటూ వారు ఆందోళన వ్యక్తం చేశారు.కాలేజ్ మైదానంలో టవర్ ఉండటం వల్ల విద్యా వాతావరణం ప్రభావితం అవుతోందని వారు తెలిపారు. ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ ఈ విషయం పైన చొరవ చూపి వెంటనే స్పందించాల్సినటువంటి విషయం తక్షణమే టవర్‌ను తొలగించాలని, వారు హెచ్చరించారు.ఒకవేళ ఆ టవర్ ను తొలగించ లేకపోతే విద్యార్థులు అందరినీ సమీకరించి 10/09/2025 బందుకు పిలుపునిస్తామని విద్యార్థి సంఘాలుగా ఆర్ట్స్ కళాశాల మేనేజ్మెంట్ కు హెచ్చరిస్తున్నాము వేలాది మంది విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని రేడియేషన్ సంబంధించి విద్యార్థులు అనారోగ్యాలకు ఇబ్బంది పరిస్థితి ఉంటుంది కాబట్టి ఏదైతే టవర్ కట్టినారు తక్షణమే తొలగించాలని ప్రత్యేకంగా మరొకసారి డిమాండ్ చేస్తున్నాము.... ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు షకీల్ వినీల్ రాజ్ కుమార్ నవీన్ వినోద్ మురళి తదితరులు పాల్గొనడం జరిగింది

# వినాయక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కల్లూరు అర్బన్ 31వ వార్డు కార్పొరేటర్ మిద్దెచిట్టెమ్మ, తిరుపాల్ దంపతులు ఏర్పాటు చేసిన వినాయక పూజా కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుడిని దర్శించుకున్నారు. కల్లూరులో జరిగిన ఈ పూజా కార్యక్రమానికి కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారని, ఆయనతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విశేషంగా ప్రజల దృష్టిని ఆకర్షించింది.

# పేదలందరికీ ఇంటి స్థలం: కర్నూలు రెవెన్యూ డివిజన్ అధికారి సందీప్ కుమార్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో (కల్లూరు)** ఇల్లు లేదా నివాస స్థలం లేని నిరుపేదలందరూ ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని కర్నూలు రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) కె. సందీప్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎం.ఎస్. నంబర్ 23 ప్రకారం ఈ అవకాశం కల్పించినట్లు ఆయన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో నివసించే వారు 2 సెంట్ల భూమి కోసం తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయంలో నమోదు చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ అవకాశాన్ని నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ పథకం ద్వారా ఇంటి స్థలం లేని నిరుపేదలకు మేలు చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మిగనూరు సీఐపై చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరులో జరిగిన సంఘటనపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. హిందువుల మనోభావాలను దెబ్బతీసే చర్యలు చేపడితే చూస్తూ ఊరుకోమని బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష? హెచ్చరించారు. ఎమ్మిగనూరు సీఐ అత్యుత్సాహం ప్రదర్శించి, నిమజ్జనం కార్యక్రమంలో బల ప్రదర్శన చేశారని ఆయన ఆరోపించారు.

**ర్యాలీకి పిలుపు** ఈ సంఘటనను నిరసిస్తూ గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మిగనూరులోని శివ సర్కిల్‌లో ర్యాలీ నిర్వహించనున్నట్లు రామకృష? తెలిపారు. ఈ ర్యాలీలో ప్రతి హిందూ సోదరుడు, బీజేపీ కార్యకర్త పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

**సీఐపై విమర్శలు** ఎమ్మిగనూరు సీఐ తీరుపై రామకృష? మాట్లాడుతూ, శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు అల్లర్లను సృష్టించేలా వ్యవహరించడం సరికాదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజలకు స్వేఛ్ఛ, భద్రత ఉన్నాయని, కానీ ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆయన అన్నారు. పండుగల సందర్భంగా అత్యుత్సాహం ప్రదర్శించడం, బూట్లతో కాలితో తన్నడం వంటి చర్యలు ఖండించదగినవని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ లాంటి ఉన్నతాధికారుల పనితీరును చూసి నేర్చుకోవాలని, జిల్లాలో నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా జరిగాయని రామకృష? ప్రశంసించారు. ఎమ్మిగనూరు సీఐ పనితీరు ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా ఉందని, వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని ఎస్పీని కోరుతున్నామని రామకృష? అన్నారు. ఈ సంఘటనపై బీజేపీ తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

# రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులందరికీ యూరియా పంపిణీ చేయండి

## బ్లాక్ మార్కెట్ ను అరికట్టండి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి

**పాణ్యం, సెప్టెంబర్ 3, పల్లె వెలుగు:** మండలంలోని భూపనపాడు, ఆలమూరు,మద్దూరు, నెరవాడ,కొండ జూటూరు, బలపనూరు గ్రామాల్లో రైతులు యూరియా దొరకక అనేక అవస్థలు పడుతున్నారని,రైతు సేవ కేంద్రాల చుట్టూ అనేకమార్లు ప్రదక్షణలు చేసిన యూరియా అవసరమైన మేరకు అందరికీ దొరకడం లేదని, ప్రైవేట్ వ్యాపారస్తుల వద్దకు వెళ్తే 266 రూపాయలకు అమ్మ వలసిన యూరియాను 400 రూపాయల నుండి 500 రూపాయల వరకు అమ్ముతున్నారని,అది కూడా ఇతర గుళికలు లేదా ఎరువులు కొన్న వాళ్లకు మాత్రమే యూరియా ఇస్తామని చెబుతున్నారు.ఫలితంగా యూరియా దొరకక ఆయా గ్రామాల తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో రైతులు అనేక అవస్థలు పడుతున్నందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాణ్యం మండలంలోని అన్ని గ్రామాల రైతులకు యూరియా పంపిణీ చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏ ఈ ఓ కి వినతి పత్రం అందజేశారు.రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూరియా సమ ృద్ధిగా ఉందని ప్రచారం చేయడమే కానీ ఆచరణలో సరిపడా రాష్ట్రానికి అవసరమైన యూరియా తెప్పించడంలో విఫలమయిందని.

పేద మధ్యతరగతి రైతులకు సకాలంలో అందజేయడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వం ఎరువులకు ఇచ్చిన సబ్సిడీలు తగ్గించడంలో భాగంగానే రాష్ట్రానికి కోత విధిస్తున్నందువల్ల,పక ృతి సేద్యం ప్రోత్సహిస్తున్నామనేటువంటి నెపంతో యూరియా సరఫరా చేయకుండా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని ప్రతి గ్రామంలో రైతు సేవ కేంద్రం ద్వారానే యూరియా పంపిణీ చేయాలని,బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అడ్డుకట్ట వేయాలని, అధిక రేట్లను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు,పాణ్యం మండల సిఐటియు కార్యదర్శి కె. భాస్కర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు ఖాసీం,ప్రసాద్, జెకె శ్రీనివాసులు,సుందరేశం, రాజు,రమేష్, రామాంజనేయులు, గణేష్,దేవరాజ్,పుల్లయ్య పాల్గొన్నారు.




# శ్రీ ప్రథమ నంధీశ్వరస్వామి ఆలయంలో సప్లయర్ సామాన్లు,డెకరేషన్ వేలం పాట.




**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలోని స్థానిక నవనవనందులలో మొదటి ఆలయమైన శ్రీ ప్రథమ నంధీశ్వరస్వామి ఆలయం కళ్యాణమండపంలోని వివాహాలకు ఇచ్చే సప్లయర్స్ సామాన్లు, డెకరేషన్ కు సంబంధించి మూడు సంవత్సరాల కాలానికి వేలం పాట గురువారం (04- 09- 2025) తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ వేలం పాటలకు పట్టణంలోని వ్యాపారులు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. వేలంపాటలలో లక్షల రూపాయలలో ప్రథమనందీశ్వరునికి ఆదాయం సమకూరే అవకాశం ఉంది.. ప్రథమనందీశ్వర స్వామి వారికి ఆదాయం చేకూరాలని భక్తులు కోరుకుంటున్నారు.

# వంతెన పై పనులు ప్రారంభం



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 3** : బండి ఆత్మకూరు లోని కుందూ నదిపై ఉన్న వంతెన పై పనులను బుధవారం నాడు ప్రారంభించారు. వంతెన ఇరు పక్కల రక్షణ కవచాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్న సంగతిని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ గుర్తించారు. ఈ మేరకు ప్రత్యేక గ్రాంట్ కింద విధులను మంజూరు చేస్తున్నానని సాధ్యమైనంతవరకు త్వరగా పనులు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంతెనకు సంబంధించిన పనులను తెలుగుదేశం పార్టీ మండల మాజీ కన్వీనర్ నరసింహారెడ్డి కి అప్పగించారు. ఈ పనులను బుధవారం నాడే ప్రారంభించారు. వంతెనకు ఇరు పక్కల ఉన్న ఇనుప దిమ్మెలపై ఇనుప ప్లేట్లను ఏర్పాటు చేసే పనులకు పూనుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పనులను పూర్తి చేయాలని కూడా కలెక్టర్ ఆదేశించినట్లుగా తెలుస్తోంది. ఇనప దిమ్మెలకు పై భాగంలో ఇనుప ప్లేట్లను ఏర్పాటు చేసి వెల్డింగ్ చేస్తున్నారు. మండల తెలుగుదేశం పార్టీకి చెందిన క్లస్టర్లు భోజనం మల్లేశ్వర్ రెడ్డి దీసిపాలెం లింగారెడ్డి బండి ఆత్మకూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి బూత్ కన్వీనర్లు అంజాద్ ఖాన్, సిమెంట్ సుబ్బయ్య తదితరులు వంతెన వద్దకు చేరుకొని వంతెన వద్ద జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. వంతెన వద్ద జరుగుతున్న పనులు నాలుగు రోజులలోనే పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.



# భరద్వాజ కుటుంబాన్ని పరామర్శించిన బుడ్డా శైలజ, ఎన్ఎండి ఫిరోజ్





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 3** : శ్రీశైలం ట్రస్టి బోర్డ్ మాజీ డైరెక్టర్ భరద్వాజ శర్మ కుటుంబాన్ని బుధవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. మంగళవారం భరద్వాజ శర్మ సతీమణి లక్ష్మీ దేవమ్మ హైదరాబాదులో ఆకస్మికంగా మ ృతి చెందారు. ఈ మేరకు ఆమె భౌతికకాయాన్ని నంద్యాలకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే భరద్వాజ్ శర్మ ఆత్మీయులు, బంధుమిత్రులు, సన్నిహితులు ఆయన స్వగ్రానికి చేరుకొని పరామర్శించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సతీమణి బుడ్డా శైలజ, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ ఎం డి ఫిరోజ్ లు పరామర్శించారు. భరద్వాజ్ శర్మ తెలుగుదేశం పార్టీలో ప్రధాన నాయకుడిగా పనిచేస్తూ తరతరాల నుండి శర్మ కుటుంబం ఆయుర్వేద వైద్యంలో ప్రజలకు సేవలు అందిస్తూ ఉంది. శర్మ సోదరుడు మధుసూదన్ శర్మ కూడా నంద్యాలలో ఆయుర్వేద వైద్యుడిగా పని చేస్తున్నారు. ప్రజలతో సన్నిహిత సంబంధాలు భరద్వాజ్ శర్మ సతీమణి వినియోగానికి గురికావడం అందర్నీ కలిసి వేస్తోంది. ఆత్మీయులు సన్నిహితులతో పాటు మీడియా మిత్రులతో కూడా శర్మ అవినాభావ సంబంధాలు ఉన్నాయి. ఆప్తులు పరామర్శిస్తున్న సమయంలో శర్మ కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఉండటం అందరినీ కలచి వేస్తూ ఉంది. ప్రముఖ నాయకులతో పాటు బండి ఆత్మకూరు మండలానికి చెందిన క్లస్టర్లు కన్వీనర్లు తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు భరద్వాజశర్మ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అందరి అశ్రునయనాల మధ్య లక్ష్మీదేవి అంత్యక్రియలను నిర్వహించారు.

# గణేష్ ఉత్సవాలు భారతీయ సంస్కృతీ సాంప్రదయాలకు ప్రతీక .

## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి .



**పల్లె వెలుగు నంద్యాల.** భారతీయ సంస్కృతీ సాంప్రదాయలకు గణేష్ ఉత్సవాలు ప్రతీక అని, భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా హిందువులు వినాయక చవితి పండుగ, విశేషపూజల అనంతరం గణేష్ నిమజ్జనం ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని చిన్న అమ్మవారి శాల ఎదురుగా ఉన్న మెంజిన్ బజార్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ ఉత్సవ విగ్రహంకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మెంజిన్ బజార్ గణేష్ యూత్ సభ్యులు లగిశెట్టి విశ్వనాథం, కిషోర్, ఆనంద్, మంజు, సతీష్, పవన్ లు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఘన స్వాగతం పలికి పురోహితులచే ఉత్సవ గణనాధునికి విశేషపూజలు చేయించారు. ఈ సందర్బంగా బైరెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు భవిష్యత్ తరాల కోసం నేటి యువత కాపాడుకోవాల్చిన బాధ్యత ఉందన్నారు. ఈ పూజల్లో రాయలసీమ ఉద్యమ నాయకులు రాథోడ్ సీమ క ృష?, సురేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కానాల గ్రామ జనసేన పార్టీ కార్యాలయంలో ఘనముగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** జనసేన పార్టీ అధినాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందఠరేగా కానాల గ్రామ జనసేన పార్టీ నాయకులు అబ్దుల్లాపురం షన్నీర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల నియోజకవర్గం సమన్వయకర్త పిడతల సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేష్ చౌదరి , నగేష్ , సాయి జయంతి , సందీప్ , వీర మహిళ సంగా జయంతి , సీనియర్ జనసేన పార్టీ నాయకులు అబ్దుల్ భాషా , షబ్బీర్ , గుజరాతి వెంకటేష్ , బాబి మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయానుకూలంగా బస్సులు నడపాలి




**హెూళగుంద. పల్లె వెలుగు సెప్టెంబర్03** గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో విద్యనభ్యసించే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వైయస్సార్సీపి విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండా అమారేష్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కె గిరి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు సమయానికి పాఠశాలలకు చేరుకోలేక పోతున్నారని అన్నారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఆలూరు వయా సులువాయి మీదుగా హెూళగుంద కు ప్రభుత్వ బస్సు సౌకర్యాన్ని ప్రభుత్వ పాఠశాల,జూనియర్ కళాశాల సమయానికి అనుకూలంగా బస్సును నడపాలని అన్నారు. బస్సు సరైన సమయానికి నడిపితే విరుపాపురం ,సులవాయి, పెద్దహ్యాట, సమతగేరి, ఎల్లార్తి, బిజె హళ్లి, హెబ్బటం, కోగిలతోట గ్రామాల విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ విషయంపై బుధవారం ఆదోని ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ కు వినతి ఇచ్చారు.వీరితోపాటు రవి,మల్ల తదితర నాయకులు ఉన్నారు.

# మినుము పంట రైతుల అగసాట్లు


## అకాల వర్షానికి తడిసిన మినుముగింజలు

## బాగుంటే 8000 ధర తడిస్తే 5000

## వేలువ్యాపారస్తుల చేతివాటం



**దొర్నిపాడు సెప్టెంబర్ 3పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలో సుమారు 3 వేల ఎకరాలలో రైతులు మినుము పంట సాగు చేశారు పంట పండి చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలు రావడంతో చేను మీద ఉన్న పంటతోపాటు ముందస్తు మిషన్ల ద్వారా కోచుకున్న మినుములు తడిసి ముద్దయ్యాయి ,దీంతో మినుము పంటసాగుచేసిన రైతులు ఆరబెట్టుకోవడం, జల్లెడ వేస్తూ, అగసాట్లుపడుతున్నారు వ్యాపారస్తులు చేతివాటాలు ప్రదర్శిస్తూరైతన్నలను నట్టేట ముంచుతున్నారు, గింజలు బాగుంటే 8000 తడిసిన ధాన్యమైతే5000 నుండి 6000 కు నుగోలు చేస్తున్నారు , పంట పండి ఇంటికి రావాలంటేఎకరానికి విత్తనాలు, ఎరువులు, మందులు సేద్యాలు, మిషన్ కోతలకు, కలిపి సుమారు 25 నుండి 30వేల వరకు పెట్టుబడి వస్తుంది అని రైతులంటున్నారు, రైతుల కష్టాలు తీరాలంటే ప్రభుత్వం గిట్టుబాటు కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు



# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం






**పాణ్యం, సెప్టెంబర్ 3, పల్లె వెలుగు:** మండల పరిధిలోని శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల లో ఒకరోజు పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహమ్మద్ మియా (హెడ్ మాస్టర్ మరియు గజల్ గాయకుడు) హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు.తన గజల్స్,పద్యాలు, ఉత్తమ నినాదాల ద్వారా ప్రేరణ, నైతిక విలువలు, మానవ సంబంధాలు గురించి వివరించారు. ఈ సందఠరేగా కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు విజయవంతం కావడానికి ఇలాంటి పర్సనాలిటీ డెవలప్మెంట్ కార్యక్రమాలు చాలా అవసరం అని అన్నారు. విద్యార్థులు శ్రద్ధగా నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టాలని కోరుకుంటున్నాను ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఓడి శేషయ్య,కోఆర్డినేటర్ ఏ.జి.వెంకటేశ్వర్లు, అధ్యాపకులు మరియు ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోంది

## ఎస్వీ మోహన్ రెడ్డి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, వారికి కనీస మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి విమర్శించారు. రైతు సమస్యలపై ఈ నెల 9న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తుందని ఆయన ప్రకటించారు.

**యూరియా కొరతపై ధ్వజం** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మోహన్ రెడ్డి ఆరోపించారు. యూరియా కోసం రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని, కొన్నిచోట్ల తమ చెప్పులు, పాసు పుస్తకాలను క్యూలో ఉంచుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా బస్తా రూ. 700 పైగా అమ్ముడవుతోందని, దీని వెనుక టీడీపీ నాయకుల కమిషన్ల దందా ఉందని ఆరోపించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఆర్బీకేల ద్వారా యూరియాను సకాలంలో అందించారని, కానీ ప్రస్తుతం రైతులను బిచ్చగాళ్లుగా మార్చారని విమర్శించారు.

**గిట్టుబాటు ధరపై వైఫల్యం** మిర్చి, పత్తి, ఉల్లి రైతులు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని మోహన్ రెడ్డి అన్నారు. కర్నూలు జిల్లాలో ఉల్లి రైతుల పరిస్థితి దుర్భరంగా మారిందని, క్వింటా ఉల్లి రూ. 150 నుంచి రూ. 200 పలుకుతోందని, ఇది కూలీ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ ప్రశ్నించిన తర్వాతే ప్రభుత్వం స్పందించి రూ. 1200 మద్దతు ధర కల్పించిందని ఆయన గుర్తు చేశారు.

**ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విమర్శలు** ప్రతిపక్ష పార్టీలు నిరసనలు, ధర్నాలు చేస్తే తప్ప రైతులకు, ప్రజలకు మేలు జరగడం లేదని మోహన్ రెడ్డి అన్నారు. రూ. 4 వేల పెన్షన్ కోసం చంద్రబాబు రూ. 4 కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఇది ఆయన పబ్లిసిటీ పిచ్చికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. రైతు భరోసాలో కూడా చంద్రబాబు మాట తప్పారని, పెట్టుబడి సహాయం కింద రూ. 5 వేలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. గత వైఎస్సార్సీపీ హయాంలో ఉచిత పంటల బీమాతో పాటు అనేక పథకాలు అమలు చేశామని ఆయన పేర్కొన్నారు.

**రాష్ట్ర అప్పులపై నిలదీత** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ. 2.90 లక్షల కోట్లు అప్పు చేసిందని, ఆ డబ్బును ఏం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆడబిడ్డ నిధి కింద రూ. 1,500 ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చారని, ప్రభుత్వ ఉద్యోగులను కూడా మోసం చేశారని ఆరోపించారు. చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని, రాష్ట్రంలో అప్పులు, అభివృద్ధిపై ప్రజలకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సమస్యలపై ఈ నెల 9న వైఎస్సార్సీపీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మరోసారి స్పష్టం చేశారు.

# ముస్లిం మైనారిటీలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం





**ముస్లింలకు చంద్రబాబు అందిస్తున్న సహకారం మరువలేనిది.**
**ముస్లిం ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం తోడ్పాటు.**
**కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్.**

**ఆదోని పల్లె వెలుగు సెప్టెంబర్ 3** ముస్లిం ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిది అని కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్.మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి యన్.యం.డి.ఫరూక్ ముస్లింలకు సంబంధించిన ప్రతి కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి

చంద్రబాబు వివరిస్తూ ఆ కార్యక్రమాలు సజావుగా జరిగేందుకు తోడ్పడడం హర్షణీయం అని నూర్ అహ్మద్ పేర్కొన్నారు. ఇక యం హెచ్ పి యస్ అధ్యక్షులు ఫారుఖ్ షబ్లీ ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వానికి అన్ని విధాలా చేదోడు వాదోడుగా ఉండటం ముస్లింలందరికీ గర్వకారణం అని నూర్ అహ్మద్ తెలిపారు.

కడప నందు జరగబోయే రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణ తబ్లిగీ జమాత్ ఇజ్తెమా గురించి ఈరోజు కడప మార్కజ్ మస్జీద్ ఇబ్రహీం ఖలీలుల్లాహ్ నందు తబ్లిగీ జమాత్ ప్రతినిధులు హజరత్ నిజాముద్దీన్ మర్కజ్ ఢిల్లీ మరియు రాష్ట్ర ప్రతినిధులు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లీ స్థానిక ముస్లిం సోదరులతో కలుసుకున్నారు.

తదనంతరం ప్రభుత్వ సహకారం పొందేందుకు, ఎమ్‌హెచ్‌పీఎస్ అధ్యక్షులు ఫారూఖ్ షబ్లీ మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సూచనల మేరకు టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాస రెడ్డి. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి వారి కార్యాలయంలో కలిసి దీనికి సంబంధించిన రోడ్ మ్యాప్ ను వివరించారు.

# శక్తి యాప్ ఉపయోగించే విధానం,ప్రయోజనాలపై అవగాహన.





**వెంకటేశ్వరపురం వద్దగల ఎస్ డి ఆర్ కళాశాలలో ప్రస్తుత చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు.**
**మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం .**

**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాం నంద్యాలలో వెంకటేశ్వరపురం వద్దగల ఎస్ డి ఆర్ కళాశాల నందు విద్యార్థులకు ప్రస్తుత చట్టాల గురించి, శక్తి యాప్, ఈవ్ టీజింగ్ , సెల్ఫ్ డిఫెన్స్ మొదలగు వాటిపై అవగాహన అల్పించడం జరిగింది.ఈ సంధర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత చట్టలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని అనుకోని సమయంలో ఎలాంటి ఆపద వచ్చినా ఎదుర్కొనేల సిద్ధం కావాలని మహిళలకు ఉపయోగపడే చట్టలగురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు.శక్తి యాప్ వాటి ప్రయోజనాలు ,శక్తి టీమ్ జిల్లాలో ఏ విధంగా పనిచేసేవిధానం గురించి వివరించారు.ఏదైనా కొత్త ప్రదేశం వెళ్లినప్పుడు అక్కడ వన్ స్టాప్ వాట్సప్ సాయం కోరే శక్తి యాప్ లోని ఫీచర్స్ గురించి వివరించారు. ఏదైనా అపాయం వచ్చినప్పుడు మహిళలు తమను తాము రక్షించుకునేదుకు సెల్ఫ్ డిఫెన్స్ పై కూడా జిల్లా శక్తి టీం బృందాలు అవగాహన కల్పించడం జరుతుందన్నారు.ఎవరైనా ఈవ్ టీజింగ్ కు గురైతే పోలీసులకు సమాచారం అందించాలని అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన నంబర్ల వివరాలు తెలియజేశారు.

**ఏ ఆపదలోనైనా 112 కాల్ చేయండి.** ఏదైనా సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930,ఉమెన్ హెల్ప్ లైన్ మరియు చైల్డ్ మ్యారేజెస్ మొదలగు వాటికి 181 డయల్ చేయండి.చిన్నపిల్లల రక్షణ మరియు భద్రత కొరకు 1098, డ్రగ్స్ టోల్ ఫ్రీ నంబర్ 1972 మొదలగు వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ఇన్స్పెక్టర్ తో పాటు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు, డిస్టిక్ హెడ్ క్వార్టర్ శక్తి టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# ప్రతిఇంట్లో పూజ భార్య చేయాలా లేక భర్తచేయాలా..?

**మంత్రాలయం సెప్టెంబరు03** ప్రతి ఇంట్లో కూడా స్త్రీ ఉదయాన్నే త్వరగా నిద్రలేచి స్నానంచేసి, పూజగది శుభ్రం చేసుకుని, వంట చేసి, పూజ చేసుకుని మహానైవేద్యం పెట్టుకోవడం! ఇలా ఎవరికి నచ్చిన పద్ధతిని వాళ్ళు పాటిస్తూ ఉంటారు. కానీ చాలా మంది తెలియక చేసే పొరపాటు ఇది. రోజూ ఇంట్లో పూజ ఎవరు చేయాలి? భార్యా, భర్తా? చాలా మందికి ఈసమాధానం తెలియదు. ఎక్కువగా ఇళ్లల్లో స్త్రీ పూజ చేస్తూ ఉంటుంది, పురుషులు పూజ చెయ్యరు. అయితే, నిజానికి ఎవరు పూజ చేయాలి? ఎవరు చేస్తే ఫలితం ఏవిధంగా ఉంటుందన్నది ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**పూజా ఫలితం:**–ఇంటికి దీపం ఇల్లాలు అని చాలా మంది ఇళ్లల్లో స్త్రీలే పూజ చేస్తారు. కానీ నిజానికి ప్రతి రోజు పూజ చేయాల్సింది భర్త. ఇంటికి దీపం ఇల్లాలైనా దీపాన్ని పురుషుడు వెలిగించాలి. పూజా సంకల్పంలో కూడా ధర్మపత్ని సమేతస్య అని ఉంది, కానీ ధర్మపతి సమేతస్య అని ఎక్కడా లేదు. అంటే నిజానికి ఇంట్లో పూజ చేయాల్సింది భర్త (యజమాని). భర్తపూజచేస్తే ఆఫలితం కుటుంబ సభ్యులకు అందరికీ వస్తుంది. కానీ భార్య పూజచేస్తే మాత్రం ఆఫలితం ఇంట్లో అందరికీ రాదు. ఇంట్లో మగవాళ్లు చేసే పూజలు, యజ్ఞాలు, యాగాలు ఇలా ఏం చేసినా సరే ఇంట్లో అందరికీ పుణ్యం దక్కుతుంది. కానీ స్త్రీ చేసే వ్రతాలు, నోములకు కేవలం స్త్రీకి మాత్రమేపుణ్యంకలుగుతుంది, పురుషుడికి ఆఫలితం దక్కదు. స్త్రీ ఏం చెయ్యచ్చు?భర్త పూజ చేసినప్పుడు స్త్రీలు నైవేద్యం వండడం, పూలను అలంకరించడం, పూజ సామాగ్రిని సిద్ధం చేయడం వంటివి చేయొచ్చు. ఎప్పటి నుంచో మీఇంట్లో కూడా ఆడవారే పూజలు చేస్తున్నట్లు అయితే, ఫలితాన్ని కుటుంబ సభ్యులందరికీ అందించడానికి భర్తలు పూజించడం మంచిది. ఇంట్లో శుభకార్యాలు మంచిగా దిగ్విజయంగా జరగాలంటే ఈపరిహారం పాటించండి. ప్రతి ఒక్కరూకూడా ఇంట్లో నిత్య పూజ చేస్తూ ఉంటారు. అయితే ఇంట్లో శుభకార్యాలు జరగాలన్నా, ఇంట్లో అందరూ సంతోషంగా ఉండాలన్నా ప్రతి రోజూ ఆవునేతితో దీపారాధన చేయడం మంచిది. ఇలా చేస్తే శుభకార్యాలు దిగ్విజయంగా జరుగుతాయి కూడా.

**తరాలు మారినా, యుగాలు మారినా**
**మాతృత్వం మారని స్త్రీ వ్యక్తిత్వం అమోఘం.**

తరాలు మారినా యుగాలు మారిన స్త్రీమాత ృత్వం, వ్యక్తిత్వం,ఎప్పుడు ఒకేలా ఉంటుంది.ఆమె మనసును స ృజించిన వాడు.ఎల్లప్పుడూ అభివ ృద్ధి చెందుతాడు.ఆమె ఇచ్చే మనకిచ్చే దీవెనలు సకల సౌభాగ్యాల ప్రాప్తం. ప్రతి పురుషుడు పొంద వలసిందే. అది భగవంతుడు ఇచ్చిన. వరం కాదు. ఆభగవంతున్ని స ృష్టించిన స్త్రీనే భగవంతుడికి వరప్రదాయనిగా మారింది. ఇంతకు మించిన చరిత్ర ఏమనిషికి ఉంటుంది? తనే భగవంతుని స ృష్టికిమూలం. తనే తిరిగి అన్ని ప్రతిష్టలకు రూపాంతరాలు తనవి.అంత ఆస్త్రీతత్వంలో ఇమిడిఉంది.

## అంజుమన్ ఆధ్వర్యంలో 12 అక్టోబర్ నిర్వహించే ముస్లీం సాముహిక వివాహాలకు దరాఖాస్తులు చేసుకోండి.

### వధువుకు రు.50,000/- బహూకరణ.

### నశ్యం అబ్దుల్ ఖుద్దూస్.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల అంజుమన్ సంస్థ ముస్లిం సమాజం కోసం పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించటం విదితమే. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరంలో రెండవ విడత పేద ముస్లిం యువతులకు సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు అంజుమన్ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో నివసిస్తూ అంజుమన్ షాది ఖానా లో సామూహిక వివాహాలు చేయగోరు పేద ముస్లిం వధువుకు 18, వరుడికి 21 సంవత్సరాలు ఉన్నవారు దరాఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంజుమన్ షాది ఖానా లో ఉచిత దరాఖాస్తులు పొంది, వధువరుల ఆధార్, రెండేసి పాస్ పోర్ట్ ఫోటోలు, అమ్మాయి బ్యాంక్ పుస్తకం జిరాక్స్ కాపీలు జత చేసి 5,అక్టోబర్ లోపు అంజుమన్ ఆఫీసులో ఇవ్వాలని, సామూహిక వివాహాలు 12, అక్టోబర్ '25 ఆదివారం ఉంటాయని ఖుద్దూస్ తెలిపారు. పేద తల్లితండ్రులు తమ అమ్మాయిల వివాహాలు అంజుమన్ లో చేయుటకు ముందుకు రావాలని, నిఖా ఖర్చులు భరించి వధువుకు రూ.50,000/- నగదు చెక్కు వివాహం రోజే బహూకరించనున్నట్లు అంజుమన్ అధ్యక్షులు ఖుద్దూస్ తెలిపారు.

## యూరియాకు కొరత లేదు రైతులు ఆందోళన చెందొద్దు : ఏవో




**పాణ్యం, సెప్టెంబర్ 3, పల్లె వెలుగు:** పాణ్యం మండలంలో యూరియాకు ఎలాంటి కొరత ఉండబోదని ,రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి జయప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ యూరియా కొరత నెలకొందనే తప్పుడు ప్రచారంతో రైతులు ఆందోళన చెందుతున్నారని,ఇది తప్పు అని రైతుల అవసరాల మేరకు యూరియాను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.శుక్రవారం రోజుకు అంత పాణ్యం మండలం కు 240 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంటుందని ఏవో తెలిపారు.రైతుల అవసరాలను ద ృష్టిలో ఉంచుకుని తగినంత స్టాక్ నిల్వ ఉంచుకుని క్రమపద్ధతిలో ఎరువులు పంపిణీ జరుగుతాయని, రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసానిచ్చారు.

## పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 3 :** పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత అని మలేరియా ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి పేర్కొన్నారు. బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాలకు సంబంధించిన హాస్టల్లోని పలువురు విద్యార్థులకు జ్వరాలు వస్తున్నాయని సమాచారం అందిన మేరకు ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి వెంటనే హాస్టల్ ను సందర్శించారు. హాస్టల్ లోని పరిసరాలతో పాటు, వండిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించారు. వర్షాల సీజన్ కారణంగా తాగునీరు కలుషితమవుతున్నాయని, వాటర్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాచి వడపోసిన నీటిని తాగాలని అక్కడివారికి సూచించారు. జ్వరానికి గురైన పలువురు విద్యార్థినిలను ఆర్ డి టి కిట్టు ద్వారా రక్త పరీక్షలను నిర్వహించారు. హాస్టల్లోని విద్యార్థినిలు జ్వరాలతో బాధపడుతున్నారని తెలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఏఎన్ఎం పుష్పావతమ్మ ఆశా వర్కర్లు విద్యార్థులను పరీక్షించారు. అనంతరం వారికి మాత్రలను పంపిణీ చేశారు.

## గుమ్మనూరు జయరాం మీరు మాట్లాడే పద్ధతి మార్చుకో. లేకుంటే గతంలో ఆలూరు ప్రజలు తరిమికొట్టినారు, ఇంకా గుంతకల్లు ప్రజలు కూడా తరిమి కొడితే ఎక్కడ పోటీ చేస్తావో తెలియదు. సిపిఎం .

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు )సిపిఎం పార్టీ నంద్యాల పట్టణం ఒకటో పట్టణ ఏరియాలో స్థానిక బయటిపేట నందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సి.పి.ఎం పార్టీ జిల్లా నాయకుడు పుల్లా నరసింహులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూములు పరిశీలించడానికి పోయిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఎం ఐ కె ఎస్) రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి ని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇష్టం వచ్చినట్లు బండ బూతులు తిట్టడం ఇది సరైన పద్ధతి కాదని, నిత్యం రైతు సమస్యల కోసం పోరాటం చేస్తూ సోలార్ పరిశ్రమ తీసుకున్న భూములకు రైతులకు సరైన నష్ట పరిహారం అందించకుండా అక్కడ రైతులను సోలార్ పరిశ్రమ ఇబ్బంది పెడుతుంటే పరిశీలించడానికి పోయిన ప్రభాకర్ రెడ్డి ని నోటికి వచ్చినట్లు తిట్టడం ఇది మంచి పద్ధతి కాదని, నీకు చేతనైతే రైతులు ఇబ్బంది పడకుండా నష్టపరహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. మాకు అర్థం కాని విషయం ఏంటంటే రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి అక్కడి భూముల్ని పరిశీలిస్తే ఏమైనా గుమ్మనూరు జయరాం బాగోతం పడుతాదని భయపడుతున్నాడు ఏమో మరి,అది ముందు చెప్పాలా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , నువ్వు ఏదైనా రైతులకు మంచి చేసి ఉంటే అక్కడ ఇదిగో మా పార్టీ తరపున ఎఖీూసోలార్ భూములు తీసుకున్న రైతులకు నష్టపరిహారం అందిస్తున్నామని చెప్పాలి, కానీ నువ్వు అవేం చెప్పకుండా మా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పైన మాటల దాడి చేయడం ఇది పద్ధతి కాదు. మేము కూడా తిట్టుతాం మాకు కూడా నోరు ఉంది, కానీ మాకు విలువలు తెలుసు కాబట్టి మంచిగా చెబుతున్నాం. అక్కడ మా రైతు సంఘం సోలార్ భూముల్లో దిగగానే నీకేమైనా భయం పట్టుకున్నదా చెప్పాలని డిమాండ్ చేశారు. గుమ్మనూరు జయరాం గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆలూరు ఎమ్మెల్యే గా పనిచేశావు అక్కడ ప్రజలను ఎంత ఇబ్బందులకు గురిచేసావో మాకు తెలుసు అవన్నీ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తెలుసు అందుకే నీ మంత్రి పదవి కూడా పీకేసినారు, ఆలూరు నియోజకవర్గం లో ఈసారి గెలవలేనని చెప్పి ఏదో కూటమి ప్రభుత్వంలో చేరి గుంతకల్లుకు పోయి అక్కడ పోటీ చేసి గెలిచినావు ఈసారి కూడా అక్కడ సోలార్ రైతులకు అన్యాయం చేస్తున్నావని అర్థం అవుతోంది, ఈసారి గుంతకల్లు ప్రజలు తరిమికొట్టితే ఎక్కడ పోటీ చేస్తావోచూసుకో, కాబట్టి నిత్యం రైతాంగ సమస్యల మీద నిజాయితీగా పోరాటం చేసి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పైన బూతులు తిట్టినందు కు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు సురేష్ రమణ,విజయ్ లు పాల్గొన్నారు.



# రైతుబజార్ ప్రారంభించడంలో అధికారుల నిర్లక్ష్యం వీడాలి





## సిఐటియు,డివైఎఫ్ ఐ,ఐద్వా ఆధ్వర్యంలో రైతుబజార్ వద్ద ధర్నా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు కర్నూలు నగరం,కల్లూరు అర్బన్,32వ వార్డ్,గోవర్ధన్ నగర్ ప్రాంతంలో నిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించడంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని సిఐటియు,డివైఎఫ్ ఐ,ఐద్వా ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.ఈ మేరకు బుధవారం సిఐటియు,డివైఎఫ్ ఐ,ఐద్వా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె.సుధాకరప్ప అధ్యక్షతన రైతుబజార్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్బంగా డివైఎఫ్ ఐ నగర కార్యదర్శి హుసేన్ బాషా,ఐద్వా స్థానిక కార్యదర్శి లక్ష్మి బాయ్,కె.సుధాకరప్ప మాట్లాడారు.32వ వార్డ్ లో అనేక పోరాటాలు సాగించడం ద్వారా ప్రభుత్వాలు రైతుబజార్ ను మంజూరు చేయడం జరిగిందని అన్నారు.అయితే గత వైసీపీ ప్రభుత్వంలో అదిగో రైతు బజార్,ఇదిగో రైతు బజార్ అంటూ ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని అన్నారు.ప్రభుత్వం చివరి సమయంలో నిర్మాణం చేపట్టి చేతులు దులుపుకుందని ఏద్దేవా చేశారు. అదేవిధానం కూటమి ప్రభుత్వం గత ఎన్నికల ముందు రైతు బజార్ ను అడ్డుగా పెట్టుకుని ప్రజల ఓట్లు దండుకుని గెలిచారని చెప్పారు.కాని ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలం పూర్తి చేసుకుని సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమని పేర్కొన్నారు.కనీసం ఎన్నికల ముందు వార్డ్ ప్రజలకు ఇచ్చిన హామీ రైతుబజార్ ను ప్రారంభించడంలో కూటమి ప్రభుత్వానికి,ప్రస్తుత ఎమ్మెల్యే, అధికారులకు సైతం చేతులు రావడం లేదని మండిపడ్డారు.ఈ ప్రాంతంలో ముజఫర్ నగర్,మాదిరాజ్ నగర్, సుందరయ్య నగర్,గంగావతి నగర్, గోవర్ధన్ నగర్,ఫరూక్ నగర్,అయ్యప్ప స్వామి నగర్,ఉమా మహేశ్వరీ నగర్,చింతలముని నగర్,కన్యకా పరమేశ్వరి నగర్,ఇండస్ట్రియల్ ఎస్టేట్, వంటి కాలనీలే కాకుండా పందిపాడు, పందిపాడు ఇందిరమ్మ కాలనీ, లక్ష్మిపురం,బస్తిపాడు,బొల్లవరం, పూసులూరు వంటి చుట్టపక్కల గ్రామాల రైతులు,ప్రజలు రైతుబజార్ పట్ల ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.రైతుబజార్ ప్రారంభం అయితే ఆర్థికంగా కొంత ఉపశమనం కలుగుతుంది అని ఆశిస్తున్నారు.కాని వారి ఆశలపై ప్రభుత్వం,అధికారులు నీళ్లు చల్లడంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవలిసి వస్తుందన్నారు.ప్రస్తుతం ప్రజలంతా నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసేందుకు కొత్త బస్టాండ్ ప్రాంతంలోని మార్కెట్ యార్డ్,సిక్యాంప్ లోని రైతు బజార్ లను అశ్రాయించాల్సి వస్తుంది. దీంతో సమయం,ఆర్థికంను నష్టపోయే దుస్తుతి ఉందని పేర్కొన్నారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం,ఎమ్మెల్యే, అధికారులు స్పందించి రైతుబజార్ ను ప్రారంభించాలని,లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 32వ వార్డ్ సిపిఎం నాయకులు విజయ్ కుమార్,అక్బర్,డివైఎఫ్ ఐ నాయకులు శ్రావణ్,దనేష్,సురేష్,ఐద్వా నాయకులు శారదమ్మ,కన్యక, దానమ్మ,ఈశ్వరమ్మ,హమాలీ సంఘం నాయకులు రాజు,శరత్, రాము,జయరాజు,మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి కి విశేష పూజలు



ఆదోని అర్బన్ పల్లె వెలుగు సెప్టెంబర్ 3 ఆదోని పట్టణంలో ఎస్వీ రోడ్లో వెలసిన స్వయంభు శ్రీ రుక్మిణి పాండురంగ స్వామికి గణపతి కి బుధవారం ఏకాదశి సందరరేగా విశేష పూజలు జరిగాయి పాండురంగ స్వామి ఆలయ అర్చకుడు పవన్ స్వామి మాట్లాడుతూ ఈరోజు ఏకాదశి సందరరేగా స్వామికి అలాగే గణపతికి అభిషేకం, కుంకుమార్చన పూజలు చేయడం జరిగిందన్నారు అలాగే ఈ దేవాలయంలో ప్రతి నెల పున్నమి రోజు అన్నదానం కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు

# స్త్రీశక్తి విజయోత్సవ సభ



కడప ఇన్చార్జ్ సెప్టెంబర్ 3 పల్లె వెలుగు కడప నగరంలోని అక్కాయపల్లి వద్ద ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో "సూపర్ సిక్స్ %--% సూపర్ హిట్" లో భాగంగా అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభ ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ %--% మహిళల ఆత్మగౌరవం, సాధికారత కోసం ప్రారంభించిన స్త్రీశక్తి పథకం కడపలో విజయవంతంగా అమలవుతుండటం గర్వకారణమని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం వలన కుటుంబ ఆర్థిక భారం తగ్గిందని, ఇది నిజమైన స్త్రీ సాధికారతకు నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని విజయోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.




# పార్టీ రంగులు మార్చే గుమ్మనూరు జయరాం.

## ప్రజా సంఘాల నాయకులను బెదిరిస్తే పుట్టగతులు ఉండవు వెంటనే సిపిఎం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి కి బేషరతు గా క్షమాపణలు చెప్పాలి . సిపిఐ

పల్లె వెలుగు నంద్యాల. సిపిఎం రాష్ట్ర నాయకులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ని పార్టీ రంగులు మార్చే గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అసభ్య పదజాలంతో మాట్లాడం దుర్మార్గమని , అసభ్య పదజాలంతో మాట్లాడిన తనకు ఓట్లేసిన రైతుల కడుపు కొడుతూ సోలార్ యాజమాన్యానికి తొత్తుల వ్యవహరిస్తున్న గుమ్మనూరు జయరాం సిపిఎం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి కి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో సోలార్ పరిశ్రమకు సేకరించిన భూములు



పరిశీలించడానికి పోయిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏ ఐ కె ఎస్) రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి ని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇష్టం వచ్చినట్లు అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం ఇది సరైన పద్ధతి కాదని, నిత్యం రైతు సమస్యల కోసం పోరాటం చేస్తూ సోలార్ పరిశ్రమ తీసుకున్న భూములకు రైతులకు సరైన నష్ట పరిహారం అందించకుండా అక్కడ రైతులను సోలార్ పరిశ్రమ యాజమాన్యం ఇబ్బంది పెడుతుంటే పరిశీలించడానికి పోయిన ప్రభాకర్ రెడ్డి ని నోటికి వచ్చినట్లు తిట్టడం ఇది మంచి పద్ధతి కాదని అన్నారు . చేతనైతే రైతులు ఇబ్బంది పడకుండా నష్టపరహారం అందించాలని , రైతుల భూముల్ని పరిశీలిస్తున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి అక్కడ భూముల్ని పరిశీలించడం వలన గుమ్మనూరు జయరాం బాగోతం పడుతాదని భయపడుతున్నాడని, ఏదైనా రైతులకు మంచి చేయాలని ఉంటే సోలార్ భూములు తీసుకున్న రైతులకు నష్టపరిహారం అందించి అండగా ఉండాలని ఆయన సూచించారు. కానీ నువ్వు అవేం చెప్పకుండా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పైన మాటల దాడి చేయడం ఇది దుర్మార్గమైన చర్య అని, ఇలాంటి పద్ధతి వల్ల సూర్యుని పైన ఉమ్మి వేయడం నట్లే ఉంటుందని గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఆలూరు ఎమ్మెల్యే మంత్రిగా అక్కడ ప్రజలను ఎంత ఇబ్బందులకు గురిచేసాడో రాష్ట్రమంతటా తెలుసు. అవన్నీ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తెలుసు అందుకే నీ మంత్రి పదవి కూడా పీకేసినారు. ఆలూరు నియోజకవర్గం లో ఈసారి గెలవలేనని చెప్పి ఏదో కూటమి ప్రభుత్వంలో చేరి గుంతకల్లు స్థానంలో గెలిచడం జరిగిందని ఊరు మారిన బుద్ధి మారదని అన్నట్టు గుంతకల్లు నియోజకవర్గం లో సోలార్ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నావని మరి ఈసారి గుంతకల్లు ప్రజలు తరిమికొట్టితే ఎక్కడ పోటీ చేస్తావో చూసుకో అని తెలిపారు. కాబట్టి నిత్యం రైతాంగ ప్రజా సమస్యల మీద నిజాయితీగా పోరాటం చేస్తున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ని అసభ్య పదజాలం వాడినందుకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని పై నాయకులు డిమాండ్ చేశారు.

# పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి రూ.1కోటి విరాళం ప్రకటించిన రాష్ట మంత్రి టి.జి భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ నిర్మాణానికి టిజివి సంస్థల తరుపున రూ.1కోటి రూపాయలు విరాళంగా ఇస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రకటించారు. అమరావతిలోని తూళ్లూరు.. పెదపరిమి ప్రాంతంలో ఏపీ ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతో పాటు ఆడిటోరియం, స్మ ృతివనం ఏర్పాటుచేయనున్నాయి. ఇందుకోసం కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాల భూమిని కేటాయించింది.



వీటి శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, టి.జి భరత్ నారాయణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాస రావు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఈ గొప్ప కార్యక్రమానికి ఫస్ట్ డొనేషన్‌గా మా టీజీవీ సంస్థల తరపున 1 కోటి రూపాయలు ప్రకటించాను. దీంతో పాటు నా తరుపున మరింత సపోర్టు చేసేందుకు కృషి చేస్తాను. గత ఎన్నికల్లో రాష్ట్రంలోని ఆర్యవైశ్యులందరూ 95 శాతం మంది కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అండగా నిలబడ్డారు. తెలంగాణ, కరా?టక, తమిళనాడులో కూడా ఇవ్వని విధంగా మన రాష్ట్రంలో ఆర్యవైశ్యుడినైన నాకు మంత్రి పదవి ఇచ్చి వైశ్యులపై ఎంత గౌరవం ఉందో సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేశారు. మనకి గుర్తింపు ఇచ్చిన పార్టీకి ఎప్పుడూ అండగా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.

# మా రైల్వే డివిజన్ల పరిధిలో ప్రయాణీకుల సౌకర్యాలు, రైలు సేవల మెరుగుదలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రతిపాదనలు అమలు చేయండి.



పల్లె వెలుగు నంద్యాల. మా డివిజన్ల పరిధిలో రైల్వే ప్రయాణికుల సౌకర్యాలు, రైలు సేవలు మెరుగు పరిచేందుకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రతిపాదనలు అమలు చేయండని రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబర్లు నాగేశ్వరావు, ఎ. వెంకటరంగయ్యలు కోరారు. బుధవారం సికింద్రాబాద్ రైల్వే భవనంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ అధ్యక్షతన రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ మెంబర్స్ విస ృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పక్షాన జెడ్. ఆర్. యు. సి. సి మెంబర్స్ నాగేశ్వరావు, వెంకటరంగయ్యలు పాల్గొని ఈ విధంగా ప్రతిపాదనలు చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూగుంతకల్లు నుంచి విజయవాడ మధ్య పగటిపూట ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ప్రతిపాదన చేశామని, ప్రస్తుతం గుంతకల్లు, నంద్యాల నుంచి విజయవాడకు పగటిపూట రైళ్లు లేవన్నారు.రాష్ట్ర రాజధాని అమరావతికి విజయవాడ ప్రవేశ ద్వారం. చాలా మంది రాజధానిలో తమ పని కోసం ఒకరోజు పర్యటన చేసి అదే సాయంత్రం తిరిగి రావడానికి ఇష్టపడతారని, ప్రజలు సాధారణంగా నల్లమల ఘాట్ విభాగం గుండా రోడ్డు ప్రయాణానికి దూరంగా ఉంటారని, వారు సురక్షితమైన, నమ్మదగిన ప్రయాణ మార్గంగా రైల్వేలను ఇష్టపడతారన్నారు.బేతంచెర్ల స్టేషన్ (గుంతకల్ డివిజన్) వద్ద రైళ్లు ఆపడానికి అభ్యర్థన చేశామని, కోవిడ్ కు ముందు, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, అమరావతి ఎక్స్‌ప్రెస్‌లు బేతంచెర్లలో షెడ్యూల్ ప్రకారం స్టాప్‌లను కలిగి ఉండేవని, కోవిడ్ తరువాత, ఈ స్టాప్‌లను తొలగించారని, బేతంచెర్లలో సుమారు లక్ష జనాభా ఉందని, భారతదేశం అంతటా నాప, గ్రానైట్ స్లాబ్‌లలో దాని ప్రధాన వ్యాపారానికి ప్రసిద్ధి చెందిందని, ఇది పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ, మరో మూడు సిమెంట్ ఫ్యాక్టరీలకు దగ్గరగా ఉందని, బేతంచెర్లలో రైలు స్టాప్‌లను పునరుద్ధరించడం స్థానిక ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.స్టేషన్ అభివ ృద్ధి అవసరం. రెండవ ప్లాట్‌ఫారమ్, ప్రయాణీకుల షెల్టర్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సౌలభ్యం, భద్రతను మెరుగుపరుస్తుందని, నంద్యాల, తిరుపతి మధ్య పగటిపూట ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిపాదన చేశామన్నారు.పగటిపూట కనెక్టివిటీ లేదని, ప్రస్తుతం నంద్యాల నుండి తిరుపతికి పగటిపూట ఎక్స్‌ప్రెస్ రైళ్లు లేవని, ప్రజలు రాత్రిపూట ప్రయాణించవలసి వస్తుందని, లేదా రోడ్డు రవాణాపై ఆధారపడవలసి వస్తుందని, బస్సు ప్రయాణం తక్కువ సురక్షితమైనదని, ఎక్కువ అలసట కలిగించేదన్నారు.ముఖ్యమైన యాత్రికుల కేంద్రం తిరుపతి భారతదేశంలో అత్యధికంగా సందర్శించే యాత్రా కేంద్రాలలో ఒకటని, నంద్యాల, కర్నూలు సమీప ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తిరుపతికి క్రమం తప్పకుండా ప్రయాణిస్తారని, ప్రత్యేకంగా పగటిపూట రైలు యాత్రికులకు అనుకూలమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తుందన్నారు.పర్యాటకం, ఆర్థిక వ్యవస్థకు మద్దతు-మెరుగైన రైలు కనెక్టివిటీ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని, తిరుపతి, నంద్యాలలోని హోటళ్ళు, రవాణా నిర్వాహకులు, చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ (గుంతకల్ డివిజన్)లో లిఫ్ట్ ప్రాథమిక సౌకర్యాల కోసం అభ్యర్థ చేశామని, యాక్సెసిబిలిటీ సమస్యలు- స్టేషన్ ప్రధాన రహదారి నుండి ఎత్తులో ఉందని, వ ృద్ధులైన రైలు ప్రయాణీకులు, పిల్లలు, సామాను మోసుకెళ్ళే వ్యక్తులు స్టేషన్ వరకు ఎక్కడం చాలా కష్టంగా ఉంటుందని, లిఫ్ట్ యాక్సెస్‌ను సులభతరం చేస్తుందని, ప్రయాణీకులకు మరింత అనుకూలంగా ఉంటుందని సమావేశంలో చెప్పామని వారు అన్నారు.ప్రయాణీకుల సౌకర్యాలు, ప్రస్తుతం, స్టేషన్‌లో సరైన తాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు లేవని, ప్రయాణీకుల సౌకర్యం, సౌకర్యానికి ఈ ప్రాథమిక సౌకర్యాలను అందించడం చాలా ముఖ్యమన్నారు.నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనల మేరకు నంద్యాల రైల్వే స్టేషన్ అభివ ృద్ధికి ప్రతిపాదన చేశామని, స్టేషన్ వద్ద మినరల్ వాటర్ ప్లాంట్, ప్లాట్‌ఫారమ్ వద్ద వేచి ఉన్న ప్రయాణీకులకు సురక్షితమైన శుభ్రమైన త్రాగునీరు, సులభంగా లభించదన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణీకులకు మెరుగైన సేవ లభిస్తుందని అన్నారు.టాయిలెట్ల పునరుద్ధరణ, స్టేషన్‌లో ఉన్న టాయిలెట్లు పాతవి కావడం వల్ల ప్రయాణీకులకు అనుకూలంగా లేవని, పరిశుభ్రతను కాపాడుకోవడానికి, ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి పునరుద్ధరణ అవసరమన్నారు.డెమో రైలులో టాయిలెట్లు (నంద్యాల-రేణిగుంట) - ప్రస్తుతం, నంద్యాల నుంచి రేణిగుంట మధ్య నడుస్తున్న డెమో రైళ్లలో టాయిలెట్ సౌకర్యాలు లేవని, రైలు ప్రయాణం చాలా దూరం ఉండటం వల్ల, ప్రయాణీకులు, ముఖ్యంగా వ ృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారరని, రైలు. ప్రయాణీకుల సౌలభ్యం కోసం ఈ డెమో రైళ్లలో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సమావేశంలో కోరామని రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ మెంబర్లు నాగేశ్వరావు, వెంకటరంగయ్యలు తెలిపారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



కడ్తాల్ సెప్టెంబర్ 03 పల్లె వెలుగు దినపత్రిక: యువత స్వయంక ృషితో ఎదగాలని రాధాకృష? మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంక ృషితో ఎదిగినప్పుడే దేశం అభివ ృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంక ృషితో ఎదగాలని అన్నారు. బుధవారం మండలంలోని కడ్తాల్ గ్రామంలో శారద చందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఇరానీ టీ స్టాల్ ను దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎవరి మీద ఆధారపడకుండా స్వయంక ృషితో వ్యాపారం ప్రారంభించిన సందరరేగా శారద చందర్ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భిక్య నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయకులు పాండు లక్ పతి రామచందర్ హరియా శ్రీను లక్ష్మణ్ కోటియా మహేష్ నరేష్ మల్లేష్ శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నగరం స్వచ్ఛతలో అగ్రస్థానంలో నిలవాలి





### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
### పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు
### మెరుగుపడకపోతే కఠిన చర్యలు
### ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై అలసత్వం వద్దు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** . కర్నూలు నగరాన్ని రాష్ట్రంలోనే స్వఛతేలో అగ్రస్థానంలో నిలబెట్టేలా పారిశుద్ధ్య విభాగ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం ఆయన స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇంస్పెక్టర్లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అంతకుముందు స్మార్టన్ స్వఛరేద సంస్థ ప్రతినిధులతో పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నివారణ, చెత్త సేకరణ వంటి అంశాలపై ప్రజల్లో విస్త ృత చైతన్య కార్యక్రమాలు చేపట్టడంపై చర్చించారు .ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు పర్యవేక్షణలో అలసత్వం సహించబోమని, ఎవరి విధుల్లోనైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి డివిజన్ పరిశుభ్రతపై శానిటేషన్ ఇంస్పెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అలాగే ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లలో ఆలస్యం చేయకూడదని, ప్రతి రూపాయి ఆదాయం నగరాభివ ృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఎవరైనా కార్పొరేషన్కు నష్టం వాటిల్లే పనులు చేస్తే, వారి వేతనం నుండి ప్రజాధనం వసూలు చేస్తామన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించి, కర్నూలు నగరాన్ని స్వఛతేలో అగ్రస్థానంలో నిలబెట్టడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, వస్తే 24 గంటల్లో పరిష్కరించాలని సూచించారు. సిబ్బంది ఇచ్చే సూచనలు, సమస్యలను పరిగణలోకి తీసుకుని పరిష్కరిస్తామని, అయితే ఆశించిన స్థాయిలో ఫలితాలు లేకపోతే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సిఎంఎం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

### నగరపాలక సంస్థ అదనపు ఆర్.జి.వి. క్రిష్ణ





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరపాలక సంస్థ సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? సూచించారు. బుధవారం ఆయన కల్లూరు 89, 90 సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా సచివాలయ సిబ్బంది హాజరు, పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, రికార్డుల నిర్వహణ, పన్ను వసూళ్లు, పరిశుభ్రత, తాగునీటి సరఫరా వంటి అంశాలను సమీక్షించారు. సిబ్బందిలో ఎవరూ నిర్లక్ష్యం చూపరాదని, ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు.అలాగే, ప్రతి రోజు సచివాలయ కార్యకలాపాలను సమయపాలనతో నిర్వహించి, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన వారికి పారదర్శకంగా చేరేలా చూడాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యంగా భావించాలని, లోపాలు తక్షణం సరిదిద్దాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, పాల్గొన్నారు.

# కర్నూలులో గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి





### ఎస్పీ విక్రాంత్ పాటిల్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో క్రైమ్** ఈ సంవత్సరం గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. గురువారం నాడు కర్నూలులో సుమారు 1200 గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి 2,000 మంది పోలీసులతో భద్రత కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**భద్రత ఏర్పాట్లు** గణేశ్ నిమజ్జనం బందోబస్తు కోసం బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు గణేశ్ నిమజ్జనానికి అధిక ప్రాధాన్యత ఉందని అన్నారు. నిమజ్జన ఉత్సవం సాంప్రదాయ పద్ధతిలో, ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**నిఘా మరియు భద్రత** నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో 10 డ్రోన్ కెమెరాలు మరియు 2,000 సీసీ కెమెరాలతో నిఘా ఉంచామని ఎస్పీ తెలిపారు. రూఫ్ టాప్, పికెట్స్, స్ట్రైకింగ్ ఫోర్స్ రిజర్వ్, ఏపీఎస్పీ ఫోర్స్, పుషింగ్, లిఫ్టింగ్, స్పెషల్ పార్టీ పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పోలీసులను కోరారు. అలాగే, నిమజ్జనం ఘాట్ వద్ద విధులు నిర్వహించేవారు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ప్రజలకు సూచనలు**నిమజ్జనం ఊరేగింపు వాహనాలలో చిన్నపిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. భక్తులు మరియు ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని పోలీసులకు సూచించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు.

**బందోబస్తులో పాల్గొంటున్న బ ృందాలు** ఈ బందోబస్తులో ఇద్దరు అదనపు ఎస్పీలు, 11 మంది డీఎస్పీలు, 71 మంది సీఐలు, 143 మంది ఎస్సైలు, 358 మంది ఏఎస్సై/హెడ్ కానిస్టేబుళ్లు, 628 మంది కానిస్టేబుళ్లు, 55 ఏఆర్ సెక్షన్లు, 29 మంది మహిళా పోలీసులు, 66 మంది స్పెషల్ పార్టీ పోలీసులు, 1 ప్లటూన్ ఎస్‌డిఆర్ఎఫ్, 5 ప్లటూన్ల ఏపీఎస్పీ బ ృందాలు, మరియు 405 మంది హోంగార్డులు పాల్గొంటున్నట్లు ఎస్పీ వివరించారు. ఈ సిబ్బంది కర్నూలుతో పాటు నంద్యాల, కడప, అన్నమయ్య జిల్లాల నుండి వచ్చారని తెలిపారు. సెప్టెంబర్ 5న మిలాద్ ఉన్ నబీ పండుగకు కూడా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఆయన పేర్కొన్నారు.

## వినాయక నిమజ్జనంలో సీఐ దౌర్జన్యం పై నిరసన.



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 3** ఎమ్మిగనూరు పట్టణంలో గత నెల 31వ తారీఖు న జరిగిన నిమజ్జన కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ సీఐ శ్రీనివాసులు వినాయక నిర్వాహకుల పై బూటు కాళ్లతో తన్ని దౌర్జన్యం చేయడం అతి హేయమైన చర్యని సభ్య సమాజం తలదించుకునేలా ఉందని ఈరోజు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వివిధ హిందూ సంఘాలు నిరసన తెలుపుతూ దాదాపు రెండు వందల మంది హిందూ కార్యకర్తలు సోమప్ప సర్కిల్ నుండి డిఎస్పి ఆఫీస్ వెళ్లి డి.ఎస్.పి భార్గవి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డిఎస్పి భార్గవి స్పందించి సీఐ పై చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. హిందూ సంఘాలు ఐక్యతతో క్రమశిక్షణతో మెలగాలని నిర?యించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆదోని జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ కసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, జిల్లా సహకార దర్శి బి ఎన్ శ్రీరంగ, జిల్లా గోరక్ష ప్రముఖ జి శ్రీరాముల యాదవ్ , ఎమ్మిగనూర్ అడ్వకేట్ శ్రీనివాసులు, మంత్రాలయం ప్రఖండ కార్యదర్శి బి జగదీష్, నందవరం ఖండా కార్యదర్శి జిముకుల రవికుమార్ , గోవర్ధన్ నాయుడు, గవ్వల నారాయణ,నరహరి, పద్మావతి, పెద్దకడబూర్ బజరంగ్దళ్ రామాంజనేయులు, శివ శివకుమార్, గోనెగండ్ల వీరేష్ నాయుడు, టి సి మునిస్వామి, తదితరులు పాల్గొన్నారు

# ఘోరంగా విఫలమైన చంద్రబాబు పాలన "బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ"

### నందవరం మండలం
### కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్
### రాష్ట మేధావుల ఫోరం
### సంయుక్త కార్యదర్శి కె. ఆర్.
### లక్ష్మీకాంత్ రెడ
### రాష్ట బిసి సెల్ సంయుక్త
### కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి

**నందవరం, పల్లె వెలుగు సెప్టెంబర్ 03** రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించాల్సిన బాధ్యతను తీసుకున్న టీడీపీ నేత చంద్రబాబు నాయుడు, ఒక్క ఏడాది వ్యవధిలోనే తన అసమర్ధతను, అసంకల్పాన్ని, అసాధికారతను నిరూపించుకున్నారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. నందవరం మండలం లోని పెద్ద కొత్తిలి గ్రామ పంచాయితీలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన "బాబు ష్యూరిటీ %--% మోసం గ్యారెంటీ" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నేతలు ప్రజలకు కూటమి మోసాలను విప్పిచెప్పారు. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక మార్గనిర్దేశనలో, నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ అధ్యక్షతన పెద్ద కొత్తిలి గ్రామ పంచాయితీ నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. నందవరం మండలం కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్, రాష్ట మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె. ఆర్. లక్ష్మీకాంత్ రెడ్డి, రాష్ట బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి, జడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, పార్టీ సీనియర్ నాయకులు కె. ఆర్. రామాకోటేశ్వర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి,మహిళా విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి సావిత్రమ్మ, జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ప్రకాష్మి రెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష, నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షులు బాలరాం యాదవ్ మాట్లాడుతూ ప్రచార హడావిడిలో ప్రజలను మోసించిన చంద్రబాబు కార్యాచరణలో శూన్యం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లడించిన వివరాల ప్రకారం, 2024 సాధారణ ఎన్నికల సమయంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టోలో దాదాపు 140కి పైగా హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఒక సంవత్సరం గడిచినా ఈ హామీలలో ఒక్కదాన్ని కూడా కార్యరూపంలోకి తేవడం జరగలేదని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు కూటమిలోని ఇతర నేతలు ఈ హామీలను మరిచి, మౌనవ్రతం పాటిస్తూ అధికారాన్ని స్వార్ధ ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాట్లాడుతూ పెన్షన్ల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్క అర్హుడికి పింఛన్ మంజూరు చేయడం, ఇంటి వద్దకే పెన్షన్లు అందించడాన్ని ప్రజలు చూడగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెన్షన్లు "వెరిఫికేషన్" పేరుతో మానసిక,అంగ వైఖల్యం వంటి వాటిని చాలా పెన్షన్లు నిలిపివేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. నెలల తరబడి పింఛన్ కోసం ప్రజలు తిరగాల్సిన పరిస్థితిని స ృష్టించిందని మండిపడ్డారు. కొత్తగా పింఛన్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం, ప్రస్తుతం కొన్ని కేసుల్లో మాత్రం పింఛన్లు మంజూరు చేస్తున్నప్పటికీ అవి కూడా మ ృతుల భార్యలకు మాత్రమే వస్తున్నాయంటే "కొత్త పింఛన్ రావాలంటే భర్త చావాలి" అన్నట్టుగా తీరు కనిపిస్తోందని, ఇది ప్రభుత్వ అనాగరిక ధోరణికి నిదర్శనమని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించడం, అరెస్టులు చేయడం, బలప్రయోగంతో అణచివేయడం వంటి చర్యలు చేపడుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. అభిప్రాయ స్వేఛను అణచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం త్వరలో ప్రజల చేతుల్లోనే తగిన బుద్ధి పొందుతుందన్నారు. సామాన్య ప్రజల చైతన్యం చంద్రబాబు ప్రభుత్వం పెనుపాయలదేనని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేత ృత్వంలో రాష్ట్రానికి వచ్చిన పురోగతి, సామాజిక న్యాయం, ఆర్థిక సమతుల్యత ప్రజల మదిలో నిలిచిపోయిందని నేతలు గుర్తు చేశారు. అర్హత ఆధారితంగా ప్రతిఒక్కరికి ప్రయోజనం చేకూర్చిన జగనన్న పాలనతో పోల్చితే, చంద్రబాబు పాలన ఆశాభంగాన్ని మిగిల్చిందన్నారు. గ్రామ, వార్డు వలంటీర్ వ్యవస్థ, నవరత్నాల అమలు, నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ చేసే విధానం ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని చెప్పారు. రైతులు, మహిళలు, యువత, వ ృద్ధుల ఆశలు గాలిలో కలిసిపోయిన చంద్రబాబు హామీలు ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించి, అవి అమలు కాలేదని ఇంటింటికీ చెబుతూ "బాబు ష్యూరిటీ %--% మోసం గ్యారెంటీ" అనే నినాదాన్ని ప్రజల్లో నాటుతున్నామని నాయకులు స్పష్టంచేశారు. ఈ ఉద్యమం కేవలం విమర్శకంగా కాకుండా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించే ఉద్యమంగా అభివ ృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.వచ్చే ఎన్నికల్లో ప్రజల తీర్పు స్పష్టంగా ఉంటుంది ప్రస్తుత పాలనపై విసిగిపోయిన ప్రజలు తమ ఓటుతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, రాష్ట్ర అభివ ృద్ధికి, పేదల సంక్షేమానికి జగనన్నే మార్గం అని ప్రజలు గుర్తించారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పచ్చ పార్టీ నేతల మోసాలను ప్రజలకు తెలియజేయడం వైసీపీ కార్యకర్తల ధ్యేయంగా మారిందని, ఈ ఉద్యమాన్ని ప్రతి వార్డు, ప్రతి గడప దాకా విస్తరించేందుకు సన్నద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, మండల కార్యవర్గ సభ్యులు వెంకటేష్,మండల బిసి సెల్ అధ్యక్షులు చిన్న రాముడు,మండల యువజన విభాగ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి, గంగవరం నాయకులు సర్పంచ్ శివన్న, జయరాముడు, నీలకంఠ రెడ్డి, దస్తగిరి, రామాంజిని, బీమన్న, వెంకట్రామిరెడ్డి, రాముడు, నరసింహులు, మారెప్ప, ఈశ్వర్ రెడ్డి, పెద్ద కొత్తిలి నరసింహులు, రాముడు, పరుశు రాముడు, బలరాముడు, నాగేంద్ర, మౌలాలి, చిన్న రాముడు, చిన్న రామలింగడు, వీరేష్, చిన్న కొత్తిలి సోమన్న, హనుమంతు, మల్లయ్య, బద్రి,విజయ్, వెంకటేష్, నగేష్, నరసింహులు, ఉరుకుందు, వీరేష్, సంజీవపురం నరసప్ప, ప్రసాధ, జోహారాపురం ఎంపీటీసీ విజయం మోహన్ రెడ్డి,రంగారెడ్డి, సంజీవ రెడ్డి, బాల రెడ్డి, కె. నరసింహులు, ఎ. నరసింహులు, శంకర్ రెడ్డి, ఎల్లారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, కె రామచంద్ర, కె. వెంకటప్ప, వీరారెడ్డి, కె. రంగప్ప, ధర్మాపురం సుధాకర్,నాగలదిన్నే ప్రభాకర్, అతాఉల్ల ఇబ్రహీం పురం డీలర్ రాముడు, మాచాపురం సత్యన్న, గురుజాల సర్పంచ్ వీరాస్వామి, నరసింహారెడ్డి, జాన్, ఫోగుల నరసింహులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పొలంబడితో అధిక దిగుబడులు..

### మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి.




**మహానంది, పల్లె వెలుగు** పొలంబడి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందే విషయాలు తెలుసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి బి . నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం బొల్లవరం గ్రామంలో మేలైన సాగు యాజమాన్య పద్ధతులపై ఇండ్ గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పొలంబడి ద్వారా రైతులతో పురుగుమందులు లేని నాణ్యమైన వరి ధాన్యాన్ని ఉత్పత్తి చేయించి వారికి సేంద్రీయ స్కోప్ సర్టిఫికెట్ వచ్చే విధంగా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.ప్రతివారం రైతులు ఈ పొలంబడిలో పాల్గొనాలన్నారు. వరిలో సాగులో సూడోమోనాస్ అనే జీవ సిలింద్రనాసిని ని ముందు జాగ్రత్తగా పిచికారి చేయుట ద్వారా అగ్గి తెగులు రాకుండా నివారించుకోవచ్చని, దీనిని వాడేటప్పుడు వేరే రసాయనాలతో కలిపి వాడరాదని రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు. రైతులకు ముందస్తు బ్యాలెట్ బాక్స్ పరీక్షను నిర్వహించి వారికి పంట సాగు పద్ధతులపై ఉన్న అవగాహన గురించి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్ లో చదరపు మీటరుకు 33 వరి దబ్బులు ఉండే విధంగా చూసుకోవాలని రైతులకు తెలియజేశారు. వరి గట్ల పైన కందులు , నువ్వులు లాంటివి వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని, గట్లపైన బంతి మొక్కలను నాటుట ద్వారా మిత్ర పురుగులు ఆకర్షించడానికి దోహదపడతాయన్నారు.వరి నారు కొనలు తుంచి నాటుటద్వారా కాండం తొలుచు పురుగు గుడ్లను నివారించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ అధికారి మంజుల, బనానా ఎఫ్ పి ఓ చైర్మన్ లక్ష్మయ్య, సీఈఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# సి.ఈ.డి.ఎం ఉచిత శిక్షణతో మెగా డి.ఎస్.సి లో సత్తా చాటిన మైనారిటీలు

**-152 మంది మైనారిటీలకు ఉపాధ్యాయ ఉద్యోగాలు**
**-పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీలకు ఉచిత శిక్షణ**
**-ఆన్ లైన్ లో కూడా శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు**
**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**

అమరావతి . సెప్టెంబర్ 03 . (పల్లె వెలుగు ):కేంద్ర, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్(సిఈడియం) ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మెగా డి ఎస్ సి లో సిఈడిఎం ద్వారా శిక్షణ తీసుకొని 152 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైనట్లు బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం1994లో తెలుగుదేశం ప్రభుత్వం సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడియం) ను స్థాపించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో కర్నూలు, గుంటూరు, విశాఖపట్నం లలో మూడు ప్రాంతీయ కార్యాలయాలు కూడా నిర్వహించబడుతున్నాయ ని పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేత ృత్వంలో కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే ఉద్యోగాలకు జరగబోయే పోటీ పరీక్షల కోసం సంసిద్ధమయ్యే మైనారిటీ విద్యార్థులకు ప్రముఖ కోచింగ్ సెంటర్లలో ఉన్న నైపుణ్యమైన సిబ్బంది ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.లి ఇటీవల కూటమి ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి విడుదల చేసిన మెగా డిఎస్సీ పరీక్షలకు సిఈడిఎం పర్యవేక్షణలో 1780 మంది మైనారిటీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో 1200 మందికి పైగా అభ్యర్థులు అర్హత మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఉచిత శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని, విజయం సాధించిన 152 మంది మైనారిటీ అభ్యర్థులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన కు హాజరై ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధం గా ఉన్నారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. సిఈడిఎం ద్వారా ఉచిత శిక్షణను వినియోగించుకొని విజయం సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 152 మందికి మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో త్వరలో సన్మానించబోతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేత ృత్వంలో కూటమి ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిఈడియం ను మరింత సమర్థవంతం గా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలను



కార్యాచరణ బద్ధంగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎక్కువ మందికి సులభంగా సేవలు చేరేందుకు, ఆన్ లైన్ లో కూడా శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి, ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వము కట్టుబడి ఉందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా ఎరువులు విక్రయించిన రైతుపై కేసు నమోదు..



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం కరిమద్దెల గ్రామంలో అక్రమంగా పొలాలకు సంబంధించిన ఎరువులను నిలువ ఉంచి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తున్న సమాచారం మేరకు శుక్రవారం నాడు మండల వ్యవసాయ అధికారి కరిమద్దెల గ్రామానికి చెందిన బ్రహ్మానందం రెడ్డి తండ్రి లక్ష్మీ రెడ్డి అను వ్యక్తి కరిమద్దెల గ్రామము లో తన ఇంట్లో అక్రమంగా, ఎటువంటి లైసెన్స్ లేకుండా ఎరువులు కలిగి రైతుల కు అధిక ధరలు అమ్ముటకు రైతులను మోసం చేయుటకు కలిగి వుండగా రాబడిన సమచారం పవన్ కుమార్ గారు తన సిబ్బంది సహాయంతో రైడ్ చేసి యూరియా, మిగతా ఎరువుల తో పాటు 7.705 మెట్రిక్ టన్నుల ఎరువులను కలిగి వున్నందున సదరు మండల వ్యవసాయ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపినారు.గడివేముల మండల ప్రజలకు, రైతులకు, ఎరువుల దుకాణాల యజమానులకు తెలియ జేయడం ఏమనగా మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా యూరియా వంటి ఎరువులను అక్రమంగా కలిగి ఉండి క్రమంగా నిల్వ చేసుకొని రైతులకు, ప్రజలకు అధిక ధరలకు విక్రయించినట్లయితే చట్టప్రకారం వారి పైన చర్యలు తీసుకుంటామని పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# రైతులందరికీ త్వరలోనే యూరియా పంపిణి... వ్యవసాయ అధికారి సుమతి.



రుద్రవరం. పల్లె వెలుగు : త్వరలోనే రైతులందరికీ యూరియా బస్తాలను పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 4.09.2025 మరియు 05.09.2025 వ తేదీ లలో సుమారు 3600 మెట్రిక్ టన్నులు మరియు వచ్చేవారం లో మరొక 2400 మెట్రిక్ టన్నులు యూరియా మన జిల్లాకు మార్కుఫెడ్ ద్వారా రానున్నాయి. మన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతు సేవా కేంద్రాల ద్వారా రెవిన్యూ మరియు పోలీసు వారి సహాయం తో రైతులందరికీ యూరియాను పంపిణీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాము. రైతులందరూ కూడా తమ సహాయ సహకారాలను అందించాలని ఆమె కోరారు.

# పచ్చర్ల,మహాదేవపురం గ్రామాలో వీధి వీధినా విద్యుత్ కాంతి వెలుగులు:

**ప్రతి స్తంభానికి విద్యుత్ ఎల్ ఈ డి నూతన లైట్లు ఏర్పాటు:**
**గ్రామ అభివృద్ధే నా ధ్యేయం:**
**గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య:(రాయల్ )**

శిరివెళ్ళ: మండలం- పల్లె వెలుగు- గ్రామ అభివ ృద్ధే నా ధ్యేయం మని గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు. గ్రామంలో పలు సమస్యలు ఉంటే నాకు తెలియజేయాలని వెంటనే స్పందిస్తానని తెలిపారు.మండల పరిధిలోని మహాదేవ పురం గ్రామపంచా యతీ మజీరా పచ్చర్ల గ్రామాలలో వీధి వీధినా విద్యుత్ కాంతివంతంగా విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందఠరేగా గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య మాట్లాడు తూ ప్రధాన కూడళ్లలోని విద్యుత్ స్తంభాలకు సుమారు 25 కి పైగా నూతన ఎల్ఈడి విద్యుత్ బల్బులు వేశార న్నారు. గ్రామం అంతా సందర్శించి ప్రతి స్తంభానికి ఉన్న ఎల్ఈడి బల్బులను తనిఖీ చేసి మరమ్మతులకు గురైన వాటి స్థానంలో నూతన బల్బులు ఏర్పాటు చేసి ప్రతి వీధిలో ఎల్ఈడి వెలుగులు విరజిమ్మే విధంగా చర్యలు తీసుకున్నట్ల ఏర్పాట్లు చేయ డం జరిగిందని అన్నారు. గ్రామ అభివ ృద్ధికి , గ్రామ ప్రజల శ్రేయస్సు ,మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా క ృషి చేస్తున్నానన్నారు. ఈ సందఠరేగా సర్పంచ్ పెద్ది రమణయ్యకు గ్రామ ప్రజలు హ ృదయ పూర్వక



అభినందనలు తెలియజేశారు. గ్రామంలోని ప్రతి వీధిలో చివరి గడప వరకు గ్రామపంచాయతీ మజీరా గ్రామం పచ్చర్లలో వీధిలైట్ల కు ఎల్ఈడినూతన బల్బులు వేయడంతోకాంతి వెలుగులు విరజిమ్మేలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నానని, ఏ సమస్య వచ్చిన నా ద ృష్టికి తీసుకొని రావాలని, వెంటనే పరిష్కరించేందుకు క ృషి చేస్తానని సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు. గ్రామమంతా విద్యుత్ బల్బులతో కాంతివంతంగా ఉంటూ చీకటిని తొలగించడంతో గ్రామ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# యూరియా దాచి పెడితే చర్యలు తప్పవు:సీఐ



పాణ్యం, సెప్టెంబర్ 3, పల్లె వెలుగు: అక్రమంగా యూరియా దాచిపెట్టి రైతులను ప్రభుత్వాన్ని ఇబ్బందికి గురి చేసే విధంగా ప్రయత్నాలు చేస్తే చర్యలు తప్పవని అధికారులు వెల్లడించారు.గడివేముల మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, సీఐ కిరణ్ కుమార్ రెడ్డి తెలియజేసిన వివరాల మేరకు గడివేముల మండలం కరిమద్దెల గ్రామానికి చెందిన బ్రహ్మానందం రెడ్డి అనే వ్యక్తి ఎటువంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా ఎరువులను దాచిపెట్టి అధిక ధరలకు రైతులకు విక్రయిస్తున్నారని తెలిసి తమ సిబ్బంది సహాయంతో అనుమానిత ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించి యూరియా ఇతర ఎరువులు 7.705 మెట్రిక్ టన్నుల ఎరువులు కలిగి ఉన్నందున వ్యవసాయ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఈ సందఠరేగా అధికారులు మాట్లాడుతూ పాణ్యం, గడివేముల ఎరువుల దుకాణాల యజమానులు అక్రమంగా నిలువ చేసుకొని యూరియాను దాచిపెట్టి, బ్లాక్ మార్కెట్ చేసిన, అక్రమంగా గోదాములలో దాచిపెట్టిన,యూరియా విషయంలో ఎవరైనా రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# నంద్యాల జిల్లాకు 9300 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుంది

నంద్యాల జిల్లా రైతులకు నంద్యాల ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రసాద రావు గారు తెలియజేయడం ఏమనగా, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజ కుమారి గనియా గారు నంద్యాల జిల్లాకు
సెప్టెంబర్ 4 వ తేదీన 2600 టన్నులు,
సెప్టెంబర్ 5 వ తేదీన 2600 టన్నులు,
సెప్టెంబర్ 10 వ తేదీన 2600 టన్నులు మరియు
సెప్టెంబర్ 13 వ తేదీన 1500 టన్నులు అనగా
మొత్తంగా 9300 టన్నుల యూరియా జిల్లాకు చేరుతుంది ఇందులో 6050 టన్నులు మార్కుఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలకు కేటాయించ బడుతుందని మిగితా 3250 టన్నుల యూరియా ప్రైవేట్ డీలర్లకు కేటాయించబడుతుందని తెలియజేసారు. మార్కెఫెడ్ ద్వారా జిల్లాలో అవసరమైన రైతుసేవా కేంద్రాలకు యూరియా సరఫరా చేయబడునని ఏ రోజు ఏ రైతు సేవా కేంద్రానికి యూరియా చేరుతుందో ఆ సమాచారన్ని సంబంధిత పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అలాగే రెవిన్యూ శాఖా వారికి మండల వ్యవసాయ అధికారులు తెలియచేసి ఎటువంటి ఆటంకం లేకుండా రైతులకు యూరియా అందజేయాలని ఆదేశించారు కావున నంద్యాల




జిల్లాలో యూరియా కొరత లేదని రైతులు ఎటువంటి ఆందోళన చెండాల్సిన అవసరం లేదని అవసరమైన గ్రామాలకు సాగైనా విస్తీర?ం కి అనుగుణంగా యూరియా సరఫరా చేయబడునని తెలియచేసారు. కావున గడివేముల మండలంలోని రైతులు యూరియా కోసం ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఇంతవరకు యూరియా తీసుకొని వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఎవరైనా కౌలు రైతులు ఉంటే వెంటనే మీ గ్రామంలోని %ఎ=ా% దగ్గర కౌలు కార్డు తీసుకొని రావాలని కోరుచున్నాము.ఈ వారంలో పంటలకు యూరియా వేయదలచిన రైతులు మాత్రమే యూరియా తీసుకోండి. అనవసరంగా ముందే తీసుకొని క ృత్రిమ కొరతను స ృష్టించవద్దండి.

పంటకు సిఫారసు మేరకే యూరియాను వాడాలి. అధిక యూరియా పంటలకు వేయడం వలన చీడపీడల వ ృద్ధితి పెరుగుతుంది.

**ఇట్లు** సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జ్ ) నంద్యాల.

# చినుకు పడితే చిత్తడే.. అధ్వానంగా దారి..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని చెంచు కాలనీ యందు రోడ్డు అద్వానంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసిన రోడ్డు బురదమయంగా మారి పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ప్రజలు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి రోడ్డు స్థానంలో బీటీ రోడ్డు నిర్మిస్తే తమ ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. అధికారులకు ఎన్నిసార్లు తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. ఈ అధ్వానంగా మారిన రహదారిలో నడవాలంటే, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# యూరియా కోసం ఆందోళన చెందవద్దు



మహానంది, పల్లె వెలుగు రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దు అని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాకు ఈనెల 4, 5 తేదీలతోపాటు 10, 13వ తేదీల్లో మొత్తం 93 వేల టన్నుల యూరియా వస్తుందన్నారు. రైతు సేవాకేంద్రాలకు మార్కుఫెడ్ నుంచి వస్తున్నట్లుగా తెలిపారు. రైతులందరికీ నిబంధనల ప్రకారం ప్రతి గ్రామంలోని రైతుసేవా కేంద్రాల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ పంటలకు అవసరమైన మేరకే యూరియాలను తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.

# సెప్టెంబర్ 8న జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే ల క్యాంపు కార్యాలయాల ముట్టడికి మాల మహానాడు పిలుపు

**రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం**
**రోస్టర్ పాయింట్ 22 నుండి 16 కు తదించాలని డిమాండ్**
**జీవో నెంబర్ 99 ను తక్షణమే సవరించాలి**
**ఎస్సీ వర్గీకరణ జివో 99 పాపంలో అందరి ఎమ్మెల్యే ల భాగస్వామ్యం ఉంది..అందుకే ముట్టడి**
**మాల మహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం**

సెప్టెంబర్ 3 పల్లె వెలుగు దినపత్రిక. మేడ్చల్ జిల్లాలోనీ ఘట్కేసర్ పట్టణ కేంద్రంలో జాతీయ మాల మహానాడు మున్సిపల్ అధ్యక్షులు ఎజ్జల రఘు, మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాలలపట్ల సవతి తల్లి ప్రేమ



చూపి అణిచి వేస్తున్న తీరు జీవో 99 తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ జీవో 99లో అందరి ఎమ్మెల్యే ల భాగస్వామ్యం ఉన్నందున జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారి పిలుపుమేరకు ఈనెల 8న జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను మాల మహానాడు ఆధ్వర్యంలో ముట్టడి చేయాలని పిలుపునివ్వడం జరిగినది. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో 99 వెనక్కి తీసుకోవాలని రోస్టర్ పాయింట్లు 22 నుంచి 1 పాయింట్ కు తగ్గించాలని అదేవిధంగా జీవోను 99 ను సవరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా వారిని పాతాళంలో తొక్కడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని హెచ్చరించారు. దళితుల మధ్య వర్గీకరణ చేసి తీరని అన్యాయం చేస్తున్నారని భవిష్యత్తులో ఉపసంహరించుకోకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడితోపాటు అనేక కార్యక్రమాలు రూపొందిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడిగం ప్రవీణ్ , టి. రాములు, గుమ్మడి రాము, ఈసామ్ మధు, పర్నాటి సాయికిరణ్, గుమ్మడి అనిల్, ఎస్ బద్రి, మంతూరీ గోపి తదితరులు పాల్గొన్నారు.

# అవసరం ఉన్న ప్రతి రైతుకు ఎమ్మార్పీ -ధరకే యూరియా
## మండల వ్యవసాయ అధికారి ఏవో సుధాకర్

శిరివెళ్ళ : పల్లె వెలుగు- నంద్యాల జిల్లాకు సెప్టెంబర్ 4 న 2600 మెట్రిక్ టన్నుల యూరియా, సెప్టెంబర్ 5 న 2600 మెట్రిక్ టన్నులు, సెప్టెంబర్ 10న 2600 మెట్రిక్ టన్నులు సెప్టెంబర్ 13న 1500 మెట్రిక్ టన్నులు మొత్తము యూరియా నంద్యాల జిల్లాకు వస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు.. 6510 మెట్రిక్ టన్నులు మార్కఫెడ్ కు వస్తుందనీ. మార్క్ ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలలకు, సొసైటీలకు అందజేస్తామన్నారు. కావున అవసరమున్న ప్రతి రైతుకు యూరియా ఆర్ఎస్కే ల ద్వారా, సొసైటీల ద్వారా అందజేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శిరివెళ్ళ మండల వ్యవసాయ అధికారి సుధాకర్ స్పష్టం చేశారు.



పల్లె వెలుగు

గురువారం 04-09 -2025


# చీర్యాల గ్రామపంచాయతీ అవినీతి కేసు దర్యాప్తు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే !







**సెప్టెంబర్ 3 పల్లె వెలుగు దినపత్రిక** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం చీర్యాల గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి కేసు దాదాపు 17 నెలలు పూర్తవుతున్నా, ఇప్పటికీ ఎలాంటి పురోగతి కనిపించకపోవడంతో గ్రామస్తుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. 2024 ఏప్రిల్ 2న అప్పటి పంచాయతీ కార్యదర్శి ఎల్. నారాయణ గౌడ్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నెంబర్ 228/2024 కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదు అయ్యింది. ఫోర్జరీ సంతకాలతో ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరైనట్లు, కోట్ల రూపాయల పంచాయతీ ఆదాయం పక్కదారి పట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే కేసు నమోదు అయిన తర్వాత సీఐలు, ఎస్పైలు మారినా, దర్యాప్తులో ఏమాత్రం పురోగతి జరగకపోవడం విశేషంగా మారింది. నిందితులను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం చూపుతున్నారని, దీని వెనుక మరెవరో ఉన్నారా అన్న అనుమానాలు గ్రామస్తులలో వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం చీర్యాల గ్రామపంచాయతీ దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనమైంది. మరికొన్ని నెలల్లో ఇది జిహెచ్ఎంసి పరిధిలోకి వెళ్లే అవకాశం ఉండటంతో, కేసు పూర్తిగా నీరుగారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "నిజమైన నిందితులు శిక్ష తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అనిపిస్తోంది. పోలీసులు కఠినంగా దర్యాప్తు చేసి నిజాన్ని వెలికితీయాలి" అని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 3, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా, హాజీపూర్ మండలంలోని కర?మామిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్కల వెంకటస్వామి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తేకర?మామిడి గ్రామానికి చెందిన డోల్క నాగమణి తన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం బేస్‌మెంట్ స్థాయికి చేరుకోవడంతో, ఇల్లు మొదటి విడత బిల్లును ఆమోదించేందుకు పనుల ఫోటోలు ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేయమని పంచాయతీ కార్యదర్శిని కోరింది. అయితే కార్యదర్శి అక్కల వెంకటస్వామి ఇందుకోసం రూ. 30 వేల లంచం డిమాండ్ చేశాడు. చివరికి నాగమణి రూ. 20 వేల రూపాయలు ఇవ్వడానికి ఒప్పుకుంది. ఈ విషయాన్ని బాధితురాలు ఏసీబీ అధికారులకు తెలియజేసింది. ఏసీబీ సూచనల మేరకు బుధవారం తన ఇంటికి రమ్మని పిలిచి రూ. 20 వేల రూపాయలు ఇస్తుండగా, కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ, అదిలాబాద్ ఇన్‌ఛార్జ్ డీఎస్పీ పి. విజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి గ్రామ కార్యదర్శిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ జరిపి, అతడిని అరెస్టు చేసి కరీంనగర్ కు తరలించారు. గురువారం ఉదయం అతడిని ఏసీబీ కోర్టులో హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాలలో ఎవరైనా అధికారులు డబ్బులు అడిగితే ప్రజలు వెంటనే ఏసీబీని ఆశ్రయించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్‌లో ఇన్స్పెక్టర్లు కిరణ్, తిరుపతి, కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా, ఇందిరమ్మ బిల్లులు, రేషన్ కార్డులు, మరణ ధృవపత్రాలు మంజూరులో కూడా పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేసేవాడని గ్రామస్థులు ఆరోపించడం గమనార్హం.

## రిలే నిరాహార దీక్ష

### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు, గ్యారంటీలు,420 హామీలు అమలుకై బీజేపీ రిలే నిరాహార దీక్ష




**పల్లె వెలుగు న్యూస్ (ఆమనగల్లు):** బీజేపి నేత తల్లోజు ఆచారి పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గంలోని 160 పైగా ప్రతి గ్రామ పంచాయతిలలో ఒక్క రోజు దీక్ష కార్యక్రమంలో బాగంగా వెంకట్రావుపేట గ్రామంలో గ్రామ పంచాయతీ ఆఫీస్ ముందు ఏర్పాటు చేసిన నిరాహార దీక్షా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహా శక్తికేంద్రం ఇంచార్జ్ మహేష్ సర్కార్ హాజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న నేటి వరకు ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చెయ్యలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు కమటం ధనంజయ్య, కళ్యాణ్ కార్ లక్ష్మణ్, కె రఘు,గౌరిగే శివ కుమార్, కమటం భరత్,బూత్ అధ్యక్షులు ఇమ్మడి ఆనంద్, సీనియర్ నాయకులు తాటికోలురాములు ,నాయకులు కమటం లక్ష్మణ్, మోక్తలా రాజు,బోదాసు నరసింహా, పోలే ప్రశాంత్,హాస్రఫ్,వరికుప్పల మల్లేష్, ఎదిరే నాగేష్,వరికుప్పల ప్రశాంత్, తోట క్రాంతి , కమటం ప్రశాంత్,చప్పిడి లింగం,కమటం సాయి,మొకురాల నరసింహ,మొక్తల ఎల్లయ్య, బండ పెంటయ్య,తదితరులు దీక్షలో పాల్గొన్నారు.




## గ్రామ పాలనాధికారుల నియామక ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి.





### రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 3, పల్లె వెలుగు** గ్రామీణ స్థాయిలో పరిపాలన సులభతరం చేసే విధంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ మాట్లాడుతూ.,.. ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలన అధికారుల నియామకం సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, నియామక ఉత్తర్వుల పంపిణీ, మార్గదర్శకాలపై పలు సూచనలు చేశారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమైనదిగా భావించి తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇన్చార్జి మంత్రులు, స్థానిక మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపించాలని తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే నియమించబడిన గ్రామ పాలన అధకారులను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లా నుండి హైదరాబాద్ లోని హైటెక్ సిటీ కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, సకాలంలో నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పాలన అధికారులుగా నియమించబడే వారికి తమ స్వగ్రామం, మండలం, నియోజకవర్గంలో పోస్టింగ్ ఇవ్వకూడదని, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దంపతులకు నిర్దిష్ట పరిస్థితులలో విశేష మినహాయింపులు ఇవ్వవచ్చని, సంబంధిత అంశాలను జిల్లా స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ప్రతి క్లస్టర్ కు తగిన అభ్యర్థిని నియమించేందుకు జిల్లా కలెక్టర్ సమీక్షించాలని తెలిపారు.

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ....**

. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ లో జరగనున్న నియామక ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమానికి జిల్లాకు చెందిన గ్రామ పాలన అధికారులను సకాలంలో తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని తెలిపారు. ఈనెల 5వ తేదీ ఉదయం 8.30 గంటలకు బస్సులు బయలుదేరుతాయని, గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.





### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 3, పల్లె వెలుగు** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన, ఆసుపత్రికి వెళ్లే రోడ్డు ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పల్లె దవాఖాన కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. రహదారి నుండి ఆసుపత్రికి వచ్చే అటాచ్ రోడ్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమ్మత్తులు చేయాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనలకు లోబడి 600 చదరపు అడుగుల విస్తీర?ంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, మందుల నిల్వలు, వార్డులను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా అనేక చర్యలు చేపడుతుందని, అన్ని ప్రభుత్వ విద్య సంస్థలను అభివృద్ధి చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత ఎ ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్టులోకి వరద ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 3, పల్లె వెలుగు** జిల్లాలో ఎడతెరిప లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం లోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి చేరుతున్న వరదనీటి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువన ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి, కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీటి చేరిక పెరుగుతుందని, ఈ నేపథ్యంలో జిల్లాలో కురిసిన వర్షాలతో వాగులు, చెరువుల నుండి సైతం వరద నీరు ప్రాజెక్టులోకి రావడంతో ఇన్ ఫ్లో అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రాజెక్టు నుండి నీటి అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# 6 గ్యారంటీలు అమలయ్యే వరకు పోరాటం





## హామీల అమలుకై ఎంజేఆర్ పాదయాత్ర మధారం నుండి ఉర్కొండ ఎమ్మార్వో ఆఫీస్ వరకు ముగింపు సభలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నేత తల్లోజు ఆచారి

కల్వకుర్తి సెప్టెంబర్ 03 , (పల్లె వెలుగు దినపత్రిక హామీల అమల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిదని అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. బుధవారం రోజు ఉరుకొండ మండల పరిధిలోని రాచాలపల్లి నుండి మాదారం బీటి రోడ్డు పనుల ప్రారంభించాలని పాదయాత్ర చేస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు జనార్ధన్ రెడ్డి అధ్వర్యంలో వందలాది కార్యకర్తలతో కలిసి మండలకేంద్రనికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతు ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మాసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందరరేగా తెలియజేశారు. పాదయాత్రకు మద్దతుగా ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు బిటి రోడ్డు నిర్మించాలని పాదయాత్ర నిర్వహించుకుంటూ వస్తూ ఉరుకొండ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తాహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. అనంతరం తల్లోజు ఆచారి మాట్లాడుతూ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన వాగ్దానాలు చేసి గద్దెనెక్కిందని ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కి కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై హామీలు అమలు చేసే వరకు పోరాడుతామని రానున్న స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమం లోమహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకు లు లక్ష్మా రెడ్డి, రాజేశ్వర్ , సాహితీ రెడ్డి,దుర్గాప్రసాద్,నర్సింహా, రాంచంద్రారెడ్డి, రాంభూపాల్ రెడ్డి, పరుశరామ్,ఆంజనేయులు, బ్రహ్మ చారి, బుచ్చయ్య,సందీప్, కొమ్ము శ్రీను,గోపి బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో భోజనం, శ్రీపురం పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన మధ్యాహ్న భోజన నాణ్యతపై కలెక్టర్ ఆరా..



నాగర్ కర్నూల్ జిల్లా ,సెప్టెంబర్ 03, (పల్లెవెలుగు దినపత్రిక ) కలెక్టర్ ఆకస్మిక పర్యటన విద్యార్థుల్లో ఉత్సాహాన్ని,పాఠశాల సిబ్బందికి కూడా ప్రోత్సాహకరంగా నిలిచింది,నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్కర్నూల్ జిల్లా మండల కేంద్రంలోని శ్రీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శనలో ఆయన పాఠశాల పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు.భోజనం నాణ్యంగా ఉందా?మెనూ ప్రకారం ప్రతి రోజు సరైన వంటకాలు అందుతున్నాయా? అని విద్యార్థులను ప్రశ్నించి,వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు



# బిజెపి ఆధ్వర్యంలో ఒకరోజు నిరాహార దీక్ష





## ఆరు గ్యారంటీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలి

వెల్దండ,సెప్టెంబర్ 03, ( పల్లె వెలుగు దినపత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటి పథకాల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని, వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు శిల్పారెడ్డి రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గీతారాణిఅన్నారు. బుధవారంవెల్దండమండల పరిధిలోని కోట్రగ్రామ పంచాయతీలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్షా చేపట్టారు. ఈ నిరాహార దీక్షకు ముఖ్య అతిథులుగా పాల్గొని బీజేపీ రాష్ట్ర మహిళఅధ్యక్షురాలుముఖ్యఅతిథిగా పాల్గొని మద్దతుగా వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వ ృద్ధాప్య పెన్షన్లు 4వేల రూపాయలు, దివ్యాంగుల పెన్షన్ 6వేల రూపాయలు, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు భేషరతు వెంటనే అమలు చేయాలన్నారు. యూత్ డిక్లరేషన్ ద్వారా నిరుద్యోగులకు ఇస్తామన్నా నిరుద్యోగ భ ృతి 4000 వెంటనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని, లేనిపక్షంలో నిరాహార దీక్షలు, ధర్నాలు విస్త ృతం చేసి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పేద ప్రజల ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించడంలో బిజెపి పార్టీ ప్రజల పక్షాన ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్న ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా మోసం చేస్తుందని మండిపడ్డారు. 2లక్షలపైగా ఉన్న రైతులకు పంట రుణమాఫీ వెంటనే పూర్తిస్థాయిలో చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ర మాజీ సర్పంచ్ గీతారాణి బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు జూలూరి బాలస్వామి బూతు అధ్యక్షులు జంగయ్య బాలరాం పరమేష్ వైస్ ప్రెసిడెంట్ రాజు చారి నాయకులు లాలు ప్రసాద్ క ృష?య్య వెంకటనారాయణ వసంతంక ృష? కాళ్ల నిరంజన్ తో పాటు తదితరులున్నారునాయకులు బాలస్వామి, బిజెపి ముఖ్య నాయకులు ఉన్నారు

## యూరియా,ఎరువులు పంట సాగుకు అనుగుణంగా పంపిణీ చేయాలి.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల బ్యూరో సెప్టెంబర్ 3, పల్లె వెలుగు జిల్లాలో కొనసాగుతున్న వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో యూరియా, ఎరువులు కార్యచరణ ప్రకారం పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీక ృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భుక్యా ఛాత్రు తో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో యూరియా, ఎరువుల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..... జిల్లాలో యూరియా, ఎరువుల నిల్వలు సమ ృద్ధిగా ఉన్నాయని, వ్యవసాయ సాగుకు అనుగుణంగా సకాలంలో కార్యచరణ ప్రకారం రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఫర్టిలైజర్ దుకాణాలలో యూరియా, ఎరువుల నిల్వలు పరిశీలించి దుకాణ యజమానులు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ - పాస్ మిషన్లలో నమోదు చేయబడిన వివరాలు, సంబంధిత ఫర్టిలైజర్ దుకాణాలలో నిల్వ ఉన్న ఎరువుల వివరాలలో ఎలాంటి విభేదాలు ఉండకూడదని తెలిపారు. యూరియా పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఫర్టిలైజర్ దుకాణాల నుండి అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారి వివరాలు పరిశీలించాలని, కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు జారీ చేసి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, ఫర్టిలైజర్ దుకాణంలో ధరల వివరాలు, నిల్వ ఉన్న ఎరువుల వివరాలు ప్రదర్శించాలని తెలిపారు. పంట సాగు చేస్తున్న రైతులు, సాగు చేయని రైతుల వివరాలు సేకరించి నివేదిక అందించాలని తెలిపారు. కాలానికి అనుగుణంగా సాగు చేయవలసిన పంటల వివరాలు, సాగు మెలకువలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పంట సాగు విస్తీర?ం, యూరియా, ఎరువుల పంపిణీ, పంట సాగు చేసే రైతుల వివరాలు తదితర అన్ని అంశాలు అనుసంధానమై ఉంటాయని, నివేదిక స్పష్టంగా ఉన్నట్లయితే వరి ధాన్యం, పత్తి, ఇతర పంటల దిగుబడి, కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పాపం ఊరికే పోదు.. రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు..




మహబూబ్ నగర్ సెప్టెంబర్ 3 పల్లె వెలుగు దినపత్రిక: ఒకప్పుడు పాలమూరు వలసల జిల్లాగా ఉండేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఎక్కడ తట్ట పని, పార పని ఉన్నా పాలమూరు జిల్లా వారే కూలీలని తెలిపారు. అందుకు ప్రధాన కారణం మనం చదువులో వెనకబడి ఉండటమే అని పేర్కొన్నారు. స్వరాష్ట్రం వస్తే.. అభివ ృద్ధి జరుగుతుందని భావించామని చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ వచ్చాక కూడా అభివ ృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముసాపేట మండలం వేముల %వా+ణ% కార్నింగ్ కంపెనీలో రెండవ యూనిట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..

**నేను బాధ్యత తీసుకుంటా...** అప్పట్లో పాలమూరు విశ్వవిద్యాలయం కేవలం ఒక %గ్రా+% కాలేజీలా మాత్రమే ఉండిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపించే అవకాశం వచ్చిందని తెలిపారు. ఇపుడు విద్యా, ఉపాధి, అవకాశాలను జిల్లా అంది పుచ్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పట్లో దివంగత నేత ఇందిరా గాంధీ %బాజ, జా, దీజ%లకు భూములు అసైన్ చేసిందని పేర్కొన్నారు. ఇపుడు చదువుకుంటేనే తలరాత మారుతుందని స్పష్టం చేశారు. మీరు చదువుకోవాలంటే కావలసిన వసతుల కల్పన బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గ్రీన్ ఛానల్ ద్వారా జిల్లా ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు.

**భూమికి బదులు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం..** కొడంగల్, నారాయణపేటకు ఎత్తిపోతల పథకం తెస్తే.. %చీ+ు%లో ఫిర్యాదు చేస్తున్నారుని రేవంత్ రెడ్డి ఆరోపించారు. అక్కడ భూసేకరణ కోసం వెళ్తే.. రైతులు కొడంగల్లో ఇచ్చినట్లు రూ. 20 లక్షలు డిమాండ్ చేస్తున్నారని వివరించారు. కొడంగల్ పరిస్థితి వేరు.. నారాయణపేట పరిస్థితి వేరు అని స్పష్టం చేశారు. నారాయణ పేట వారికి కావాలంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ఇక్కడ భూసేకరణ కోసం మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పరి?కారెడ్డి, కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

**ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి..**

ప్రతిపక్షాలు.. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నాయని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీడియా కూడా లేనిపోని వార్తలకు అపోహలకు తావు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైల్ ఉత్పత్తి చేపట్టేందుకు యత్నిస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లకు స్థలాలను చూపించండని కోరారు. గతంలో మన పేదరికాన్ని చూపేందుకు పాలకులు టోనీ బ్లెయిర్‌ను తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇపుడు మన అభివ ృద్ధిని.. ప్రాజెక్టులను విద్యా సంస్థలను చూపించేందుకు వివిధ దేశాల నాయకులను పిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

**మొదటి ముద్ద పాలమూరుకు పెడతా..** కుర్చీలో కూర్చున్న ప్రతి నాయకుడు.. ఆయనను నమ్ముకున్న ప్రజలకు మొదటి ముద్దను పెట్టాలని రేవంత్ పేర్కొన్నారు. తనకు ఏ అవకాశం వచ్చినా.. మొదటి ముద్ద పాలమూరుకు పెడతా అని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో ఏ పార్టీ ఉండకూడదని చూసిన వారు.. ఇపుడు వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకుని.. కౌగిలించుకుంటున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హరీష్ రావు, సంతోష్ రావు వెనకాల ఉన్నానని ఒకరు, కవిత వెంట ఉన్నానని మరొకరు అంటున్నారని.. ఎవరి వెనకాల తాను ఎందుకు ఉంటా.. అని ప్రశ్నించారు. తాను ప్రజల అభివ ృద్ధి కోసం ముందు ఉంటానని వివరించారు. ఒకప్పుడు జనతా పార్టీ చాలా ఫేమస్.. కాల గరరేలో కలిసిపోయిందని గుర్తు చేశారు. ఏ పార్టీ, ఎవరు శాశ్వతం కాదుని హితవు పలికారు. పాపం ఎప్పుడూ ఊరికే పోదని నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో సీఎం వెంట మంత్రులు జూపల్లి క ృషా?రావు, వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు..

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు వెల్దండ ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్ద రైతన్నలు



వెల్దండ, సెప్టెంబర్ 3, పల్లె వెలుగు దినపత్రిక: నాగర్ కర్నూల్, వెల్దండ మండలంలో గల ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్దకి భారీగా రైతులు చేరుకున్నారు. అది గమనించిన వెల్దండ పోలీసులు వెంటనే అప్రమత్తమై ఆగ్రో రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్ళి రైతులంతా క్యూలైన్లో నిలుచొని, సామరస్యంగాతీసుకోవాలని పోలీస్ వారు కోరారు. చాలామంది రైతులకు యూరియా దొరకక అసహనంతో వెనుతిరిగామని రైతులు వాపోయారు. వరి ,మొక్కజొన్న పంటలకు ఎదుగుదల సమయంలో యూరియా వేయకపోతే పంట దిగుబడి తగ్గిపోతుందని, వ్యవసాయంలో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఇకనైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే యూరియా అందించాలని కోరారు.

# సకల సౌకర్యాలతో మహా మేడారం జాతర మంత్రి సీతక్క

**- జాతర సమయానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం**
**- మేడారం మాస్టర్ ప్లాన్ అమలు భక్తుల సౌలభ్యం ప్రధాన లక్ష్యం**
**- సమ్మక్క సారలమ్మల త్యాగ ఔన్నత్యానికి తగిన వేడుకగా మహా జాతర**
**మేడారం మహా జాతర ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ సమీక్షలో మంత్రి సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 03( పల్లె వెలుగు

సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర నిర్వహణ, ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర ఉన్నతాధికారులు, పలు విభాగాల ఇంజనీర్లు హాజరయ్యారు.



సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణం నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. డిజైన్‌లో అవసరమైన మార్పులపై చర్చించి, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేయాలని, మహా జాతర ప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పూజారుల అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని సూచించిన ఆమె, భక్తుల దర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను ఒకే వరుసలో అమర్చేలా ప్రణాళికలురూపొందిస్తున్నామని తెలిపారు. భక్తులు సౌకర్యంగా దర్శించుకునేలా గద్దెల ఎత్తును పెంచాలన్న పూజారుల అభ్యర్థనను కూడా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.గత జాతర అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని సూచించిన మంత్రి సీతక్క, జాతర సమయంలో భక్తులకుసహాయపడేందుకువాలంటీర్లనునియమించనున్నట్లు ప్రకటించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మేడారం పరిసరాలనుతీర్చిదిద్దుతున్నామని, మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా జాతరకు 150 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో అదనపు నిధులు కూడా కేటాయిస్తామని తెలిపారు.

జాతర నిర్వహణ ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ రూపకల్పనను ముఖ్యమంత్రికి నివేదించి, వారి ఆమోదం తర్వాత పనులు వేగవంతం చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందుకు వెళ్తామని, మేడారం అభివ ృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందని తెలిపారు. మేడారం ఆలయం తో పాటు, ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాలను అలంకరించాలని ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశం ద్వారా భక్తులందరికీ సౌకర్యవంతమైన వాతావరణంలో మహా మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రులు స్పష్టం చేశారు.

# వెల్దండ పెద్దాపూర్ సమీపంలో వ్యక్తి అనుమానాస్పద మృతి
## ముగ్గురు చిన్నారుల ఆచూకీ మిస్టరీ



**వెల్దండ ,సెప్టెంబర్ 3, పల్లె వెలుగు దినపత్రిక:** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో హైదరాబాద్, శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారి బూరకుంట సమీపంలో మ ృతి చెందాడు. మ ృతుడు ప్రకాశం జిల్లా, ఎర్రగుంట్ల పాలెం మండలం, బోయపల్లి గ్రామానికి చెందిన గుప్త .వెంకటేశ్వర్లు (35)గా గుర్తించారు. భార్య దీపికతో జరిగిన గొడవల నేపథ్యంలో , పెద్ద కుమార్తె మోక్షిత (8), చిన్న కూతురు వర్షిని, (6), కుమారుడు శివ ధర్మ (4)లను తీసుకొని బైకుపై ఇంటిని వదిలి వెళ్ళాడు. కాగా బుధవారం తెల్లవారుజామున పెద్దాపూర్ గ్రామ శివారులో విగతజీవిగా పడి ఉండడం తన పక్కనే పురుగుల మందు డబ్బా కనిపించడంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. కానీ తన వెంట తీసుకెళ్లిన ముగ్గురు చిన్నారుల పరిస్థితి ఏంటి అని పోలీసులు ఆరా తీస్తున్నారు. భార్య దీపిక ఫిర్యాదు మేరకు ప్రకాశం జిల్లా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. వెల్దండ పోలీసులు కూడా కేసు దర్యాప్తును చేపట్టారు. మ ృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కబ్జాకు గురువుతున్న స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలి



**వెల్దండ ,సెప్టెంబర్ 3, పల్లె వెలుగు దినపత్రిక:** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గల ఎస్సీ స్మశాన వాటిక కబ్జాకు గురైతుందని, కబ్జా కోరల నుండి స్మశాన వాటికను కాపాడాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం తహసిల్దార్ కార్తీక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. సర్వేనెంబర్ 241/2 గల 40 గుంటల ప్రభుత్వ భూమిని స్మశాన వాటిక కోసం కేటాయించారు. ప్రభుత్వం ద్వారా సర్వే చేసి స్మశాన వాటికకు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పు వెంకటయ్య, బూత్కురి మల్లేష్, కొప్పు హరి ప్రసాద్ ,బచ్చులకూర క ృష?య్య, కొప్పు మల్లేష్,శివ కొప్పు ,శివ, మధు, నిరంజన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతలు సమ్మక్క-సారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి





**- తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క-సారక్క జాతర**
**- జాతర చుట్టూ పక్కల శాశ్వత నిర్మాణాలు పటిష్టంగా ఉండాలి**
**- రెండు కుంభమేళాలు నిర్వహించిన సంస్థలే మాస్టర్ ప్లాన్ రూపకల్పన**
**- రాష్ట్ర సచివాలయంలో మేడారం మాస్టర్? ప్లాన్? సమీక్షా సమావేశం**
**రివ్యూలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 03(పల్లె వెలుగు )

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.., పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.., ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెలేరే శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. గతం కంటే ఈ సారి చాలా ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కానారేన్స్ రూంలో మేడారం మాస్టర్? ప్లాన్? సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం మంత్రి కొండా సురేఖ నేత ృత్వంలో జరగ్గా... మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్ ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. సమ్మక్క సారలమ్మ పూజారులతో చర్చించి వారి అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని నిర?యించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం ద ృష్టికి తీసుకురాగా... తగిన మేరకు డిజైన్లు మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద ృష్టికి తీసుకెళ్ళి... ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివ ృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతర మరింత అభివ ృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్‌లు రూపకల్పన చేయాలన్నారు. ప్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్ ను వినియోగించు కోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్ మెంటుకి ఏఐ ఎనబుల్డ్ కెమోరాలను ఉపయోగించాలన్నారు. సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ కింది వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారి పొంటి ఉన్న టెంపుల్స్ ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్‌లను దర్శించు కుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీలను ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్

# టిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరికలు



**కల్వకుర్తి సెప్టెంబర్ 03 , (పల్లె వెలుగు దినపత్రిక** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ కి చెందిన %దీ=ూ% యువ నాయకుడు శ్రీ వసుప్పుల రవీందర్ మరో 11మంది ఆయన అనుచరులు బీజీపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీ విక్రమ్ రెడ్డి, గార్ల సమక్షంలో బుధవారం బీజేపీలో చేరారు. వారికి బిజెపి నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారు కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు శ్రీ కండె హరిప్రసాద్ గారు, జిల్లా జనరల్ సెక్యూరిటీ గోరటి నర్సింహ, మాజీ కౌన్సిలర్స్ చెన్నకేశవులు, దొడ్డు క ృష? యాదవ్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్ ముదిరాజ్, మహేష్ సర్కార్, చెక్కల సాయి కుమార్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

**పార్టీ లో చేరిన వారు:** వసుప్పుల రవీందర్, వసుప్పుల లక్ష్మణ్, రాత్లావత్ శ్రీను నాయక్, గడిగే అంజీ, మీసాల వంశీ, వసుప్పుల శివ, వసుప్పుల రామ్ కిరణ్, వసుప్పుల కార్తిక్, వసుప్పుల ఆనంద్, ఓం గణేష్, పులికంటి ప్రవీణ్ బిజెపి పార్టీలకు విచ్చేసిన సందరరేగా వారికి హ ృదయపూర్వక స్వాగతం సుస్వాగతం.

# బిజెపి ఆధ్వర్యంలోఒక్కరోజు నిరాహార దీక్ష



**మాడుగుల సెప్టెంబర్ 03 పల్లె వెలుగు దినపత్రిక:** మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామంలో.. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిరహార దీక్ష... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ ల హామీలను ఇప్పటివరకు కూడా నెరవేర్చలేదు... తక్షణమే వ ృద్ధాప్య పింఛన్లు, రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగ భ ృతి, ఆడపిల్ల పెళ్ళికి లక్ష రూపాయలు మరియు తులం బంగారం, మహిళలకు 2500 రూపాయలను, అమలు చేయాలని ధర్నాకు పూనుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్ గౌడ్ , మండల మాజీ ఉపాధ్యక్షులు కాస పర్వతాలు . బీజేవైఎం జిల్లా కార్యవర్గ కార్యవర్గ సభ్యులు జమలాపురం రామకిషన్, మండల సీనియర్ నాయకులు ఆకుతోట జగన్మోహన్ గుప్తా, లక్ష్మణాచారి, పిప్పళ్ళ యాదయ్య, తోలు ప్రసాదు,కొలుకులపల్లి బిక్కు, యువ మోర్చా నాయకులు ఏర్పుల సైదులు, ఆదిమల్ల గిరి, ఏర్పుల రామక ృష?, బూతు అధ్యక్షులు బండ మల్లయ్య, కార్యదర్శి విష?, సుమన్,రవి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

# వాజేడు, వెంకటాపురం మండలాలలో మీసేవ సెంటర్ల ఆకస్మిక తనిఖీలు.

**- నిర్ణీత రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవు.**
**- అతి త్వరలో నూతన ఆధార్ సేవ కేంద్రాలు ఏర్పాటు.**
**ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్.**

ములుగు జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 03( పల్లె వెలుగు

ములుగు జిల్లాలో వరుస తనిఖీలు లో భాగంగా మీసేవ ఆపరేటర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు.బుదవారంవాజేడు మరియు వెంకటాపురం (నూ) లోని, జగన్నాథపురం, పేరూరు, వాజేడు, ఆలుబాకా, పాత్ర పురం, మొర్రివానిగూడెం మీసేవ కేంద్రాలను ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి,ఇఎస్డి గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ఆపరేటర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని రకాల మీసేవ, భూభారతి మరియు మిగతా ఆన్లైన్ సర్వీస్ లను ప్రజలకు అందించాలని సూచించారు. మీసేవ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తాహాసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఆదేశించారు. వాజేడు మరియు వెంకటాపురం మండల ప్రజలు, ఆధార్ సేవల గురించి ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి అదనపు కొత్త ఆధార్ సెంటర్ ని మండల కేంద్రంలలో అతి త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.కళ్యాణ లక్ష్మి, మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని, మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ, వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిరీ?త రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీల అమలుకై బిజెపి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



**కల్వకుర్తి సెప్టెంబర్ 03 , పల్లె వెలుగు దినపత్రిక** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటి పథకాల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని, వెంటనే అమలు చేయాలని బిజెపి తల్లోజు ఆచారి గారి పిలుపుమేరకు కల్వకుర్తి నియోజకవర్గం లో వెల్దండ మండలం గుండాల గ్రామంలో గ్రామ బూత్ అధ్యక్షులు బుజరాజు మల్లేష్ అధ్యక్షాతన నిరాహార దీక్ష చేయడం జరిగింది. తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వ ృద్ధాప్య పెన్షన్లు 4వేల రూపాయలు, దివ్యాంగుల పెన్షన్ 6వేల రూపాయలు, మహిళలకు ఇస్తానన్న 2500 రూపాయలు భేషరతు వెంటనే అమలు చేయాలన్నారు. యూత్ డిక్లరేషన్ ద్వారా నిరుద్యోగులకు ఇస్తామన్నా నిరుద్యోగ భ ృతి 4000 వెంటనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని, లేనిపక్షంలో నిరాహార దీక్షలు, ధర్నాలు విస్త ృతం చేసి ప్రజల సమస్యలు పరిష్కరించడానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రామక ృష?.శ్రీను. మల్లేష్. ఆంజనేయులు. మహేష్ . జంగయ్య. శ్రీను. రమేష్. పరుశరాములు. శ్రీకాంత్. కుమార్. శ్రీశైలం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నల్లబెల్లి మండల కమిటీ నియామకం





**ఎన్ హెచ్ ఆర్ సి. నల్లబెల్లి మండల అధ్యక్షులుగా యార మధుకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా నాగపురి రమేష్, ఉపాధ్యక్షులుగా ఇంతల అనంతరెడ్డి, అధికార ప్రతినిధిగా రమేష్ నియామక పత్రాలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య వరంగల్ జిల్లా అధ్యక్షులు మేరుగు రాంబాబు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ ఆవునూరి కిషోర్**

నల్లబెల్లి, సెప్టెంబర్ 03 ( పల్లె వెలుగు ): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) నల్లబెల్లి మండల కమిటీని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు ప్రకటించారని జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అవునూరి కిషోర్ తెలిపారు. మండల అధ్యక్షులుగా యార మధుకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగపురి రమేష్, మండల ఉపాధ్యక్షులుగా ఇంతల అనంతరెడ్డి, అధికార ప్రతినిధిగా ఆవునూరి రమేష్ లను నియమించినట్లు తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పడిన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర జిల్లా కమిటీల ఆదేశాల మేరకు పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నల్లబెల్లి మండల అధ్యక్షులుగా ఎన్నికైన యార మధుకర్ రెడ్డి మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీకాంత్, నెహ్రూ నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మేరుగు రాంబాబుకు, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ కిషోర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకిచ్చిన ఈ పదవిని నీతి నిజాయితీతో నిర్వహిస్తామని మండలంలో సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. మండల అధ్యక్షులుగా యార మధుకర్ రెడ్డి నియామకంతో నల్లబెల్లి మండల ప్రజలు, విద్యావంతులు, మేధావులు అభినందించి హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## కాప్రా లో ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు



పల్లె వెలుగు క్రీడల ద్వారా యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, వారికి ఆరోగ్యకరమైన భవిష్యత్తు లభిస్తుందని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఉప్పల్ నియోజక వర్గంలోని కాప్రా మాణిక్ సాయి ఎంక్లేవ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఫైర్ ర్యాలీ బ్యాడ్మింటన్ అకాడమీ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, క్రీడారంగాన్ని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. యువత చదువుతో పాటు క్రీడలల్లో కూడా రాణించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, క్రీడాభివృద్ధికి తోడ్పడే ఇలాంటి అకాడమీలు మరిన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. ఈ అకాడమీని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ మహిళా నేతలు జాగ్రత్తగా ఉండాలి... కవితను విమర్శిస్తే నష్టపోతారు: సీతక్క




ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యవహారం మొత్తం ఒక పెద్ద కుటుంబ డ్రామా అని... కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ నాటకాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత తన కుటుంబ సభ్యులపై చేసిన ఆరోపణల వెనుక పెద్ద కుట్ర ఉందని, అవినీతి సొమ్ము పంపకాల్లో వచ్చిన తేడాల వల్లే వారి మధ్య గొడవలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ఈరోజు మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా సీతక్క ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ జాతిపితగా చెప్పుకునే కేసీఆర్, తన ఇంట్లోని నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించుకోలేని బలహీన స్థితిలో ఉన్నారా? అని సీతక్క ప్రశ్నించారు. కాళేశ్వరం అవినీతి బండారం బయటపడేసరికి, కుటుంబ సభ్యుల మధ్య గొడవలు సృష్టించి అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అక్రమ సంపాదన, అవినీతి డబ్బు పంచుకోవడంలో వచ్చిన విభేదాలే ఈ డ్రామాకు కారణమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ములుగులో తన ఓటమి విషయాన్ని కూడా సీతక్క ప్రస్తావించారు. "సంతోష్ రావుకు బినామీ అయిన పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వేల కోట్లు సంపాదించారని కవితే స్వయంగా ఆరోపించారు. అదే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గత ఎన్నికల్లో ములుగులో నన్ను ఓడించడానికి వందల కోట్లు ఖర్చు పెట్టాడు. కవిత చేసిన ఈ బినామీ ఆస్తుల ఆరోపణలపై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు?" అని ఆమె నిలదీశారు. అలాగే, కేటీఆర్ ప్రోత్సాహం లేకుండా కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం సాధ్యమేనా? అని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకున్న కవిత... ఇప్పుడు హరీశ్ రావు, సంతోష్క రావులను టార్గెట్ చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ మహిళా నేతలు అప్రమత్తంగా ఉండాలని సీతక్క హితవు పలికారు. "రేపు కేసీఆర్ కుటుంబం మొత్తం మళ్లీ ఒక్కటవుతుంది. అనవసరంగా కేసీఆర్, కేటీఆర్ దృష్టిలో పడాలని కవితను విమర్శిస్తే మీకే నష్టం. అలా నోరు జారిన మహిళా నాయకులు కచ్చితంగా నష్టపోతారు" అని ఆమె హెచ్చరించారు.

## కుండపోత వర్షాలతో ఉత్తరాది అతలాకుతలం... పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్

ఉత్తర భారతదేశం గత కొన్ని రోజులుగా కుండపోత వర్షాలతో అతలాకుతలమవుతోంది. రుతుపవనాల తీవ్రతకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తోడవడంతో పలు రాష్ట్రాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. వరదలు, కొండచరియలు విరిగిపడటంతో అనేక నగరాలు, గ్రామాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హరియాణా, ఒడిశా సహా పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, ఒడిశాలో కురిసిన భారీ వర్షాలకు ఓ ప్రధాన వంతెన కొట్టుకుపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో రోడ్డు మార్గం తెగిపోయింది.

**రాజధాని ఢిల్లీలో యమునా ఉగ్రరూపం** జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఢిల్లీలో యమునా నది ఉగ్రరూపం దాల్చింది. మంగళవారం సాయంత్రానికే నది నీటిమట్టం 206.03 మీటర్లకు చేరడంతో ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తోంది. దీంతో అధికారులు చారిత్రాత్మక పాత రైల్వే వంతెనను (లోహా పుల్) మూసివేసి, నదీ తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపు, గురుగ్రామ్‌లో అనేక అండర్‌పాస్‌లు, రోడ్లు నీట మునగడంతో ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోయింది. సెక్టర్ 63ఏ వద్ద కదర్‌పూర్ డ్యామ్ దెబ్బతినడంతో సమీప గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

**పంజాబ్, హరియాణాలలో జల ప్రళయం** పంజాబ్‌లో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. 1988 తర్వాత రాష్ట్రంలో ఇంతటి భయంకరమైన వరదలు చూడలేదని అధికారులు చెబుతున్నారు. సట్లెజ్, బియాస్, రవి నదులు ఉప్పొంగడంతో 12 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ వరదల కారణంగా ఇప్పటివరకు 29 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 2.56 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ సెప్టెంబర్ 7 వరకు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. హరియాణాలోని యమునా నగర్, అంబాలా, కురుక్షేత్ర జిల్లాల్లోనూ రెడ్ అలర్ట్ కొనసాగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, బీఎస్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటూ ఇప్పటివరకు 16,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

**హిమాచల్‌లో రికార్డు స్థాయి వర్షాలు, యాత్రలు రద్దు** పర్యాటక రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు రికార్డులు సృష్టిస్తున్నాయి. 1949 తర్వాత ఆగస్టు నెలలో 431.3 మి.మీ.ల అత్యధిక వర్షపాతం ఇక్కడే నమోదైంది. ఈ భారీ వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడి అనేక రోడ్లు, యాత్రా మార్గాలు ధ్వంసమయ్యాయి. దీంతో అధికారులు ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాతా వైష్ో?దేవి యాత్రను సెప్టెంబర్ 3 వరకు తాత్కాలికంగా నిలిపివేశారు.

**ఒడిశాలోనూ బీభత్సం.. ఏపీ, తెలంగాణకు కష్టాలు** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భువనేశ్వర్, కటక్ వంటి నగరాలు నీటిలో తేలియాడుతున్నాయి. మల్కంగిరి జిల్లాలోని మోటు వద్ద కంగుర్‌కొండ వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఈ వంతెన కూలిపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో రోడ్డు మార్గం పూర్తిగా తెగిపోయింది. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మత్స్యకారులు సెప్టెంబర్ 3 వరకు సముద్రంలోకి వెళ్లవద్దని ఐఎండీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్‌లోనూ రాబోయే ఐదు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## పెరుగుతున్న టారిఫ్‌లు... ఎగుమతిదారులతో కేంద్ర మంత్రి కీలక భేటీ

అంతర్జాతీయంగా వాణిజ్యపరమైన సవాళ్లు పెరుగుతున్న నేపథ్యంలో భారత ఎగుమతిదారులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ప్రపంచ వాణిజ్యంలో మారుతున్న సమీకరణాల వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టమైన హామీ ఇచ్చారు. ఢిల్లీలో ఎగుమతి ప్రోత్సాహక మండళ్లు (ఈపీసీ), వివిధ పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో పీయూష్ గోయల్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వాణిజ్య శాఖ, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. ముఖ్యంగా కొన్ని భారతీయ ఉత్పత్తులపై ఇటీవల పెరుగుతున్న టారిఫ్‌లు, వాటి వల్ల ఎదురవుతున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. టెక్స్‌టైల్స్, దుస్తులు, ఇంజినీరింగ్, రత్నాలు-ఆభరణాలు, తోలు, వైద్య పరికరాలు, ఫార్మా, వ్యవసాయం వంటి పలు రంగాల ప్రతినిధులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ టారిఫ్‌ల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో భారత వస్తువుల పోటీతత్వం దెబ్బతింటోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రంగం ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను పరిష్కరించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన పీయూష్ గోయల్, దీర్ఘకాలిక పరిష్కారాల కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఎగుమతిదారులు అధైర్యపడొద్దని, ఉత్పత్తుల నాణ్యతను పెంచుకోవడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మారాలని, ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేయడం, ఎగుమతులను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని గోయల్ నొక్కిచెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుకూల వాతావరణాన్ని కల్పిస్తామని, సకాలంలో విధానపరమైన జోక్యంతో ఎగుమతిదారులకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. టారిఫ్‌ల ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ చొరవను పరిశ్రమ వర్గాలు ప్రశంసించాయి.

## పీఓకేలో అడవుల ఊచకోత.. వరదలు, విపత్తులకు కారణమిదేనా?

**పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో భారీ స్థాయిలో అటవీ విధ్వంసం**

**టింబర్ మాఫియా, పాక్ సైన్యం, అధికారుల కుమ్మక్కు ఆరోపణలు**

**గూగుల్ ఎర్త్ శాటిలైట్ చిత్రాలతో బట్టబయలు**

**తీవ్రమవుతున్న వరదలు, కొండచరియల విపత్తులు**

**నీలం లోయలో అత్యధికంగా పర్యావరణ నష్టం**

**అరుదైన వన్యప్రాణులు అంతరించిపోయే ప్రమాదం**

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో విస్తృతంగా జరుగుతున్న అటవీ విధ్వంసం తీవ్ర పర్యావరణ సంక్షోభానికి దారితీస్తోంది. టింబర్ మాఫియా, పాక్ సైన్యంలోని కొందరు అధికారులు, ప్రభుత్వ పెద్దల అండదండలతో సాగుతున్న ఈ అక్రమ దందా కారణంగా ఆ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం, వరదల తీవ్రత పెరగడం వంటి ప్రకృతి విపత్తులు అధికమవుతున్నాయి. ఈ సంచలన విషయాలను ఇండియన్ డిఫెన్స్ రీసెర్చ్ వింగ్ (ఐడీఆర్‌డబ్ల్యూ) తన నివేదికలో వెల్లడించింది. నీలం లోయకు సంబంధించిన ఇటీవలి గూగుల్ ఎర్త్ శాటిలైట్ చిత్రాలను ఉటంకిస్తూ ఈ నివేదిక పలు విషయాలను బహిర్గతం చేసింది. ఒకప్పుడు పచ్చదనంతో కళకళలాడిన అనేక ప్రాంతాలు ఇప్పుడు అడవులు నరికివేయడంతో బోసిపోయి కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బుగ్నా పెయిన్, నీలం లోయ పరిసరాల్లోని కొండ ప్రాంతాలు చెట్లు లేక నేల కోతకు గురవుతున్నాయని చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి. పాకిస్థాన్‌లో అటవీ చట్టాల అమలు సరిగ్గా లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రాజకీయ, సైనిక వర్గాలతో బలమైన సంబంధాలున్న టింబర్ మాఫియా ఎలాంటి అడ్డంకులు లేకుండా తమ కార్యకలాపాలు సాగిస్తోంది. దేవదారు, పైన్, సెడార్ వంటి విలువైన కలపను నరికి పట్టణ మార్కెట్లకు, విదేశాలకు అక్రమంగా తరలిస్తూ వేల కోట్లు ఆర్జిస్తోంది. దెబ్బతిన్న చెట్లను తొలగించేందుకు ఉద్దేశించిన 'విండ్‌ఫాల్ పాలసీ'లను అడ్డుపెట్టుకుని, ఆరోగ్యంగా ఉన్న చెట్లను సైతం మాఫియా నరికివేస్తోందని నివేదిక పేర్కొంది. ఈ అక్రమ కలప రవాణాకు పాక్ సైన్యం భద్రత కల్పిస్తోందని, నిరసన తెలిపే స్థానికులను బెదిరిస్తోందని పలు నివేదికలు ఆరోపిస్తున్నాయి. నియంత్రణ రేఖ వెంబడి భద్రత పేరుతో సైన్యం మోహరించి, కలప రవాణా కాన్వాయ్‌లకు సాయుధ రక్షణ కల్పిస్తోందని విమర్శలున్నాయి. గ్లోబల్ ఫారెస్ట్ వాచ్ డేటా ప్రకారం, 2000-2020 మధ్య పీఓకేలో 6 శాతానికి పైగా అటవీ విస్తీర?ం తగ్గగా, ఒక్క నీలం లోయలోనే 15-20 శాతం అడవులు అక్రమ కలప దందాకు బలైపోయాయి. ఈ అటవీ విధ్వంసం వల్ల నేల కోత పెరిగి, కొండచరియలు విరిగిపడే ప్రమాదాలు అధికమయ్యాయి. 2022లో పాకిస్థాన్‌లో సంభవించిన భారీ వరదలకు నీలం లోయలో చెట్లు లేకపోవడం కూడా ఒక కారణమని నివేదిక గుర్తు చేసింది.

## ఈ మూడు దేశాల మైనారిటీలకు భారత్ ఊరట

పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భారత్‌కు వలస వచ్చిన మైనారిటీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. సరైన ప్రయాణ పత్రాలు లేకపోయినా, వాటి గడువు ముగిసినా శిక్షల నుంచి మినహాయింపు ఇస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు '2025 ఇమ్మిగ్రేషన్, ఫారినర్స్ చట్టం' సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, 2024 డిసెంబర్ 31వ తేదీకి ముందు భారత్‌లోకి ప్రవేశించిన హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ, క్రైస్తవ మతాలకు చెందిన వలసదారులకు ఈ మినహాయింపు వర్తిస్తుంది. చెల్లుబాటయ్యే పాస్‌పోర్ట్ లేదా వీసా లేకుండా దేశంలోకి ప్రవేశించినా, లేదా వాటి గడువు ముగిసిపోయినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోరు. సాధారణంగా ఇలాంటి కేసులలో ఐదేళ్ల వరకు జైలు శిక్ష లేదా రూ. 5 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఇదే తరహా మినహాయింపును టిబెటన్లు, శ్రీలంక తమిళులకు కూడా పొడిగించారు. నిర్దిష్ట కాలపరిమితిలోగా భారత్‌కు వచ్చిన వారికి ఈ వెసులుబాటు ఉంటుంది. అయితే, నేపాల్, భూటాన్ పౌరులు చైనా, పాకిస్థాన్ వంటి దేశాల మీదుగా ప్రయాణిస్తే మాత్రం ఈ మినహాయింపులు వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు, మినహాయింపు పరిధిలోకి రాని విదేశీయులకు కఠిన నిబంధనలు విధించారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారికి రూ. 5 లక్షల వరకు జరిమానా విధించవచ్చు. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలోనే ఉండిపోతే, గడిపిన కాలాన్ని బట్టి జరిమానా పెరుగుతుంది. కొన్ని ప్రత్యేక కేసులలో ఈ జరిమానా రూ. 50 నుంచి మొదలుకొని, ఇతర విదేశీయులకు రూ. 3 లక్షల వరకు విధించే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసే అధికారాలను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అప్పగించారు. అంతేకాకుండా, విదేశీయులకు వసతి కల్పించిన వారు లేదా విద్యాసంస్థలు, ఆసుపత్రులు సరైన వివరాలు అందించకపోతే వాటిపై కూడా లక్ష రూపాయల వరకు జరిమానాలు

## గణేశ్ మండపం పక్కనే చికెన్ భోజనాలు.. వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురిపై కేసు

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహా పలువురు వైసీపీ నాయకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వినాయక మండపం సమీపంలో మాంసాహారంతో భోజనాలు ఏర్పాటు చేయడమే ఈ కేసుకు కారణం. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నిన్న నందిగామ గాంధీ సెంటర్‌లో వైసీపీ శ్రేణులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా ప్రజలకు చికెన్ బిర్యానీ పంపిణీ చేశారు. అయితే, ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రదేశానికి సమీపంలోనే గణేశ్ మండపం ఉంది. గణేశ్ మండపం పక్కన మాంసాహారంతో భోజనాలు పెట్టడం, కార్యక్రమానికి ముందస్తు అనుమతులు తీసుకోకపోవడంపై పోలీసులు అభ్యంతరం తెలిపారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై శాతకరి? స్వయంగా ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు ఆధారంగా మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్‌తో పాటు మరో 30 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న పూరీ జగన్నాథ్, ఛార్మి

ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, నటి, నిర్మాత ఛార్మి కౌర్ హైదరాబాద్ శివారు ముచ్చింతల్‌లో ఉన్న సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం 'స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ'ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామిని కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫొటోలను వారి బృందం సోషల్ మీడియాలో పంచుకోవడంతో అవి ఇప్పుడు వైరల్‌గా మారాయి. ప్రస్తుతం పూరీ జగన్నాథ్ తన తదుపరి సినిమా పనుల్లో చాలా బిజీగా ఉన్నారు. కోలీవుడ్ స్టార్ విజయ్ సేతుపతితో ఆయన ఒక భారీ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ కూడా మొదలైంది. ఈ చిత్రంలో సంయుక్త, టబు, విజయ్ కుమార్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇంతటి బిజీ షెడ్యూల్ మధ్య సమయం తీసుకుని పూరీ, ఛార్మి కలిసి ముచ్చింతల్ వెళ్లి రావడం ఆసక్తికరంగా మారింది.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com